


19న డాక్ అదాలత్

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): పోస్టాఫీసులో అందిస్తున్న సేవలపై ఈనెల 19న డాక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కర్నూలు డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ జి.జనార్దనరెడ్డి బుధవారం తెలిపారు. పాతబస్టాండు వద్ద ప్రధాన తపాలా కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. పోస్టాఫీసు సేవలపై ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే పోస్టు కవర్ ద్వారా పోస్టల్ సూపరింటెండెంట్ జి.జనార్దనరెడ్డి, కర్నూలు డివిజనల్ కార్యాలయం, పాతబస్టాండు అడ్రస్సుకు 15వ తేదీలోపు పంపించాలని ఆయన సూచించారు.

కరువు నేలకు కన్నీళ్లు!

కళ్ల ముందే కృష్ణాజలాలు అనంతపురం.. కుప్పం వైపు తరలిపోతున్నాయి. ఆ నీటిని కరువు నేలకు మళ్లించాల్సిన పాలకుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది. పత్తికొండ జలాశయం కుడి కాలువకు నీటిని విడుదల చేసినా పొలాలకు మళ్లించలేని దైన్యపరిస్థితి. పంట కాలువలు అసంపూర్తిగా వదలేయడమే కారణం. కుప్పానికి నీళ్లు తీసుకెళ్లామని పాలకులు, ఇంజనీర్లు సంబరాలు చేసుకుంటున్నారు. అదే స్ఫూర్తితో పశ్చిమ ప్రాంతం కరువు, వలసలు నివారించేందుకు పంట కాలువలు పూర్తి చేయక పోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రధాన కాలువలో కృష్ణమ్మ ప్రవహిస్తుంది. పక్కనే పంట కాలువలు వెలవెలబోతున్నాయి. డిస్ట్రిబ్యుటరీలు లేకపోవడం.. నీటిని మళ్లించు కోవడానికి రైతులు పోటీ పచ్చని పల్లెసీమల్లో జల జగడాలకు ఆజ్యం పోస్తుంది. పత్తికొండ (పందికోన) జలాశయం కుడి, ఎడమ ప్రధాన కాలువ కింద అసంపూర్తి పంట కాల్వలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.




చుక్కనీరు లేక వెలవెలబోతున్న పంట కాలువ

- కళ్ల ముందే కృష్ణమ్మ పరుగులు
- అసంపూర్తిగా హంద్రీనీవా పంట కాలువలు
- పత్తికొండ జలాశయం నుంచి కుడి కాలువకు నీటి విడుదల
- పల్లెల్లో జల జగడాలకు
- రూ.210 కోట్లు ఇస్తేనే కరువు నేల సస్యశామలం

కర్నూలు, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం జలాశయం ఎగువన 40 టీఎంసీలు కృష్ణా వరద జలాలు హంద్రీనీవా కాలువకు ఎత్తిపోసి, రాయలసీమ జిల్లాల్లో 6.05 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని లక్ష్యం. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 8టీఎంసీలు వాడుకునే హక్కు ఉంది. నందికొట్కూరు, పాణ్యం, పత్తికొండ, ఆలూరు నియోజక వర్గాల్లో 80 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి. 0.16 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన కృష్ణగిరి జలాశయం కింద 5.100ఎకరాలు, 1.126 టీఎంసీల సామర్థ్యంతో పత్తికొండ (పందికోన) జలాశయం కుడి కాలువ కింద 10,774 ఎకరాలకు, ఎడమ కాలువ కింద 50,626 ఎకరాలు కలిపి 61,400ఎకరాలకు సాగునీరు ఇవ్వాల్సి ఉంది. పూర్తిస్థాయిలో సాగునీరు ఇస్తే పత్తికొండ, దేవనకొండ, ఆస్పరి మండలాలు పచ్చని పైర్లతో సస్య శ్యామలం అవుతాయి. కరువు, వలసలు ఆగిపోతాయి. పంట కాలువలు అసంపూర్తిగా వదిలేయడంతో 17-19వేల ఎకరాలకు కూడా సాగునీరు ఇవ్వలేని పరిస్థితి ఉంది. రూ.3,500కోట్లలో హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. ఫేజ్-1 పరిధిలో విస్తరణ 90-95 శాతం పూర్తిచేశారు. తొలిసారిగా 2,824 క్యూసెక్కులకు పైగా ఎత్తిపోస్తున్నారు. చిత్తూరు జిల్లా కుప్పం బ్రాంచి కెనాల్‌కు కృష్ణాజలాలు చేరడంతో సీఎం చంద్రబాబు జలహారతి ఇచ్చారు. రైతులు సంబరాలు చేసుకున్నారు. ఇది కూటమి ప్రభుత్వం సాధించిన పురోగతి. రాయలసీమ కరువు నేలకు ఎక్కడికి నీళ్లు తీసుకెళ్లినా అభినందించాల్సిందే. కళ్ల ముందే కృష్ణాజలాలు తరలిపోతుంటే.. ఆ నీటిని కరువు నేలకు మళ్లించుకోలేక కష్టజీవులు కన్నీరు పెడుతున్నారు.

మిగతా 6లో..

7 బార్లకు మళ్లీ నోటిఫికేషన్

- 14వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరణ.. 15న లాటరీ పద్ధతిలో ఎంపిక
- ఇప్పటికే ఖరారైన 19 బార్ల ఏర్పాటుకు ప్రొవిజినల్ లైసెన్స్ జారీ


బార్ల యాజమానులకు ప్రొవిజినల్ లైసెన్సు జారీ చేస్తున్న ఈఎస్

కర్నూలు అర్బన్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 7 బార్లకు నోటిఫికేషన్‌ను ఎక్సైజ్ శాఖ జారీ చేసింది. సూపరింటెండెంట్ ఎం. సుధీర్‌బాబు నగరంలోని తన చాంబర్‌లో నోటిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను బుధవారం వెల్లడించారు. జిల్లాలోని కర్నూలు-4, ఎమ్మిగనూరు-2, గూడూరు నగర పంచాయతీలో ఒక బారు ఏర్పాటు కోసం ఈనెల 14వ తేది వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, 15న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కలెక్టర్ చేత లాటరీ ద్వారా ఎంపిక చేయిస్తామని తెలిపారు. జిల్లాలో 26 బార్లకు గానూ 19 బార్లకు మొదటి విడతలో ఖరారు చేసినట్లు తెలిపారు. నిబంధనల మేరకు 6వ వంతు వార్షిక లైసెన్స్ రుసుం రూపంలో చెల్లించిన వారికి వెంటనే వ్యాపారాలు కూడా మొదలు పెట్టడానికి ప్రొవిజినల్ లైసెన్సు జారీ చేసినట్లు తెలిపారు.

ఉల్లిని క్లియర్ చేశాం

- 4, 5 తేదీల్లో యార్డుకు సెలవు
- కర్నూలు మార్కెట్ యార్డు సెక్రటరీ జయలక్ష్మి

కర్నూలు అగ్రికల్చర్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): కర్నూలు మార్కెట్ యార్డులో అమ్మకానికి ఉల్లిని మొత్తం కొనుగోలు చేసి క్లియర్ చేశామని కర్నూలు మార్కెట్ యార్డు సెక్రటరీ జయలక్ష్మి వెల్లడించారు. గురువారం ఆమె యార్డులో విలేకరులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా క్వింటాకు రూ.1,200 మద్దతు ధర చెల్లించే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌తో పాటు మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయసునీత, కలెక్టర్ రంజిత్‌బాషా, జాయింట్ కలెక్టర్ నవ్య కృషి ఫలితంగా రోజులుగా ఎటువంటి ఆటంకాలు లేకుండా మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఉల్లి కొనుగోలు చేపట్టామన్నారు. ఇకపై రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని, రైతులు తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉల్లిని రైతులు పొలాల్లోనే గ్రేడింగ్ చేసుకుని రావాలని కోరారు. 4వ తేదీన గణేష్ నిమజ్జనంతో పాటు 5వ తేదీ మిలాదున్ నబీ పండుగ పురస్కరించుకుని కర్నూలు మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించామన్నారు. రైతులు ఆరో తేదీన ఉల్లిగడ్డలను మార్కెట్ యార్డుకు తీసుకురావాలని సూచించారు.

రూ. 4.7 కోట్లతో పనులు

- జలవనరులశాఖ సీఈ కబీర్‌బాషా



భూమి పూజలో పాల్గొన్న సీఈ, ఈఈ

శ్రీశైలం, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం రిజర్వాయర్ వద్ద రూ.4.7 కోట్ల వ్యయంతో షాట్ క్రిటింగ్ పనులు చేపడతున్నట్లు జలవనరులశాఖ సీఈ కబీర్‌బాషా తెలిపారు. పనులకు సీఈతో పాటు డ్యాం ఈఈ వేణుగోపాల్ రెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. డ్యాం ఫ్లడ్ క్రంటోల్ రూమ్ కొండపై నుంచి వ్యూ పాయింట్ కాన్ఫరెన్స్ హాలు వరకు 12వేల చదరపు మీటర్లు పనులు చేపట్టనున్నారు. సీఈ మాట్లాడుతూ వర్షాకాలంలో పైనుంచి బండరాళ్లు జారిపడకుండా ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. జంగిల్ క్లియరెన్స్ చేసిన అనంతరం పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

యూరియాపై నిఘా

- సరిహద్దుల్లో ప్రత్యేక బృందాలతో నిఘా
- సీఎంకు వివరించిన కలెక్టర్ రంజిత్ బాషా



కర్నూలు అగ్రికల్చర్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో యూరియా పక్కదారి పట్టకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని కలెక్టర్ రంజిత్ బాషా వెల్లడించారు. బుధవారం యూరియా పంపిణీపై సీఎం చంద్రబాబు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో యూరియా నిల్వలు, వాటి పంపిణీపై సీఎంకు కలెక్టర్ వివరించారు. యూరియా పక్కదారి పట్టకుండా జిల్లా సరిహద్దుల్లో వ్యవసాయ, రెవెన్యూ పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిఘా ఉంచామన్నారు..కర్ణాటక సరిహద్దులో ఉన్న చెక్‌పోస్టుల్లో ఎక్సైజ్, మార్కెటింగ్, రెవెన్యూ పోలీసు అధికారులతో నిఘా ఉంచామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 130 మెట్రిక్ టన్నుల డీఏపీ, యూరియాను సీజ్ చేశామని మూడు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేశామన్నారు. ఒక షాపు లైసెన్సు రద్దు చేశామని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ జేడీ వరలక్ష్మి పాల్గొన్నారు.

● కంట్రోల్ రూమ్ నెం.8341302863

జిల్లాలో యూరియా సరఫరా పంపిణీకి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే రైతులు కంట్రోల్ రూమ్ నెం.8341302863కు ఫోన్ చేయాలని కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. సమస్యలను వెంటనే రిసీవ్ చేసుకుని పరిష్కరిస్తామన్నారు. గురువారం 296 మెట్రిక్‌టన్నులు, మరో రెండు రోజుల్లో 2,600 మెట్రిక్ టన్నులు మొత్తం 3,506 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానుందని, రైతులు ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు.

కార్పొరేషన్ల డైరెక్టర్లుగా నలుగురికి అవకాశం

- టీడీపీ నుంచి మనోజ్, రామకృష్ణకు అవకాశం
- బీజేపీ, జనసేన నుంచి రాఘవేంద్ర, సుబ్బయ్య


నగరూరు రాఘవేంద్ర


పీబీవీ సుబ్బయ్య


మనోజ్‌కుమార్ భీమిశెట్టి


ఆరేకల్లు రామకృష్ణ

కర్నూలు, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో 11 కార్పొరేషన్ల డైరెక్టర్లను బుధవారం నియమించింది. డైరెక్టర్ల నియామకంలో జిల్లాకు సముచిత స్థానం కల్పించారు. టీడీపీ నుంచి ఇద్దరు, బీజేపీ, జనసేన పార్టీ నుంచి ఒక్కొక్కరికి అవకాశం కల్పించారు. కీలకమైన కార్పొరేషన్లలో ఛాన్స్ ఇవ్వడంతో జిల్లాకు రాజకీయంగా సముచిత స్థానం దక్కినట్లయింది. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కూటమి మూడు పార్టీల్లో ముగ్గురికి కార్పొరేషన్ల డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. కర్నూలు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ నగరూరు శమంతకమణి కుమారుడు, బీజేపీ సీనియర్ నాయకుడు నగరూరు రాఘవేంద్రకు ఏపీ స్టేట్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టరుగా నియమించారు. 2014లో బీజేపీలో చేరిన ఆయన జిల్లా ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబరుగా పని చేశారు. గత వైసీపీ హయాంలో జరిగిన రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్సీగా పోటీ చేశారు. జనసేన సీనియర్ నాయకుడు, రాఘవేంద్ర టాలెంట్ కరస్పాండెంట్ పీబీవీ సుబ్బయ్యను ఏపీ కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టరుగా అవకాశం ఇచ్చారు. పవన్‌కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా కార్పొరేషన్ అభివృద్ధి కోసం పని చేస్తానని ఆయన వివరించారు. కర్నూలు నగరం 44వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి భీమిశెట్టి మనోజ్‌కుమార్‌ను ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఐడీసీఎల్) డైరెక్టరుగా నియమించారు. 8 ఏళ్లుగా టీడీపీలో కొనసాగుతున్న ఈయన 2021 నగరపాలక సంస్థ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.

● ఆదోనిలో 'ఆరేకల్లు'కు అవకాశం

ఆదోని నియోజకవర్గం నుంచి టీడీపీ సీనియర్ నాయకుడు బి.కృష్ణయ్య అలియాస్ ఆరేకల్లు రామకృష్ణకు స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టరు పదవి దక్కింది. టీడీపీ ఆవిర్భావం నుంచి రామకృష్ణ పార్టీలోనే కొనసాగుతున్నారు. పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడు, సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడులకు అత్యంత సన్నిహితంగా ఉంటున్నారు. కీలకమైన హౌసింగ్ కార్పొరేషన్‌లో డైరెక్టర్‌గా అవకాశం ఇవ్వడంపై ఆయన ప్రభుత్వానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మిగనూరు రూరల్ సీఐకి డీఎస్పీగా పదోన్నతి


మధుసూదన్‌రావు

కర్నూలు క్రైం/ ఎమ్మిగనూరు, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బీవీ మధుసూదన్ రావుకు డీఎస్పీగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 8 మంది సీఐలకు పదోన్నతి కల్పించగా.. వారిలో మధుసూదన్ ఒకరు. 1995 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన ఈయన కర్నూలు జిల్లాలో ఆత్మకూరు, వెలుగోడు, జూపాడుబంగ్లా, ఉలిందకొండ, నంద్యాల వన్‌టౌన్, కడప జిల్లాలో పని చేశారు. 2010లో సీఐగా పదోన్నతి పొంది ఫ్యాక్షన్ జోన్, కర్నూలు తాలుకా, కడప డీటీసీ, కోర్టు మానిటరింగ్, చిత్తూరు జిల్లా గంగవరం, శ్రీకాళహస్తిలో పని చేశారు. రాయలసీమ ఐజీ కార్యాలయంలో ఏడాదిన్నర పాటు పని చేశారు. ప్రస్తుతం ఎమ్మిగనూరు రూరల్ సీఐగా పని చేస్తున్నారు. పదోన్నతి పొందిన ఈయనకు పలువురు ఎస్ఐలు, సీఐలు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంగళగిరి హెడ్ రిపోర్టు చేసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా వినూత, గోపాలాచార్యులు

- జిల్లా నుంచి ఇద్దరికి అవకాశం
- ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం


వినూత


గోపాలాచార్యులు

పత్తికొండ/ సి.బెళగల్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటన చేసింది. పత్తికొండ మండలం హోసూరు ఎంపీపీ(డబ్ల్యూ)పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు గజ్జల వినూత, సి.బెళగల్ మండలం బురాన్‌దొడ్డి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు ముతుకూరి గోపాలాచార్యులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. వీరంతా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈనెల 5వ తేదీన విజయవాడలో నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా అవార్డులను అందుకుంటారు.


ఆలూరు మండల పరిషత్ పాఠశాలలో ఊడి పడిన పైకప్పు పెచ్చులు


ఆలూరులో పెచ్చులు ఊడిన పాఠశాల భవనం

ఊడిన పాఠశాల పెచ్చులు

నలుగురు విద్యార్థులకు గాయాలు


గాయపడిన విద్యార్థిని నిత్య

ఆలూరు రూరల్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడిపడటంతో నలుగురు విద్యార్థులు గాయపడిన సంఘటన బుధవారం ఆలూరు మండలంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా... ఆలూరు పట్టణంలోని 4వ వార్డులో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత కొంత కాలంగా పాఠశాల పైకప్పునకు పెచ్చులు ప్రమాకరంగా మారాయి. ఈ క్రమంలో బుధవారం నాలుగో తరగతి గదిలో నలుగురు విద్యార్థులపై పెచ్చులు పడటంతో వారి తలలకు బలమైన గాయాలయ్యాయి. మధ్యాహ్నం భోజన సమయంలో తరగతి గదిలో కూర్చున్న నిత్య, జయశ్రీ, చరణ్, విఘ్నేష్‌లపై పెచ్చులు ఊడిపడ్డాయి. దీంతో రక్తగాయాలైన విద్యార్థులను ఉపాధ్యాయులు ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మధ్యాహ్న భోజన సమయం కావడంతో పెను ప్రమాదం తప్పింది. కొంతమంది విద్యార్థులు భోజనం కోసం పాఠశాల ఆరుబయటకు వచ్చారు. ఇదిలా ఉండగా పాఠశాలలో గత వైసీపీ ప్రభుత్వంలో నాడు-నేడు పనులను చేపట్టారు. ఆ పనుల్లో నాణ్యత వల్లే కనీం మూడేళ్లు తిరగకుండానే ఇలా పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడిపడి విద్యార్థులు గాయపడ్డారని స్థానికులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. నాడు-నేడు పనుల్లో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు విలేకరులకు తెలిపారు.

వినాయకా.. సెలవిక..!


గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి ప్రతినిధులతో మాట్లాడుతున్న కమిషనర్ విశ్వనాథ్

- నేడు కర్నూలులో గణేశ్ నిమజ్జనోత్సవం
- కేసీ కెనాల్ వినాయక ఘాట్ వద్ద ఏర్పాట్లు పూర్తి

6


రంగులతో ఘాట్లను వేడుకలకు సిద్ధం చేసిన అధికారులు

బాలల సంరక్షణ అందరి బాధ్యత

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి



వర్క్‌షాపులో ప్రసంగిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి

కర్నూలు లీగల్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సమాజంలో బాలలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి తెలిపారు. బాలల కోసం స్నేహపూర్వక పథకం-2024పై స్థానిక న్యాయ సేవాసదన్ భవనంలో బుధవారం జరిగిన ఓ వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల హక్కుల రక్షణకు సంబంధించి ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకోవాలన్నారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ ఎం.వెంకట హరినాథ్ మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టి బాలల హక్కులను రక్షించాలని పిలుపునిచ్చారు. వికలాంగుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా మాట్లాడుతూ వైకల్యాలతో ఉన్న బాలలకు అవసరమైన వైద్య చికిత్సను అందించడానికి తాము కృషి చేస్తామని తెలిపారు. నంద్యాల అదనపు డీఎంహెచ్‌వో శారదాబాయి మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్‌తో సమన్వయం చేసుకుని బాలలకు అవసరమైన చికిత్స, మందులను అందజేసేందుకు తాము చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. బాలలకు ఏమైనా సమస్యలు ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కు ఫోన్ చేయాలని కోరారు. బడికి వెళ్లని పిల్లలను గుర్తించి వారికి జిల్లా పరిషత్ పాఠశాలలో చేర్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ, జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి, డీఈఓ శామ్యూల్ పాల్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సాంబశివరావు, ప్రభుత్వ అబ్జర్వేషన్ హోం సూపరింటెండెంట్ హుశేన్ బాషా, కర్నూలు డైస్ సెంటర్ మేనేజర్ ఇర్ఫాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో ప్రతి ఇంటికీ కొళాయి

● కలెక్టర్ రాజకుమారి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాజకుమారి

నంద్యాల ఎడ్యుకేషన్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జల్‌జీవన్ మిషన్ లక్ష్యసాధనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వాలని కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. జల్‌జీవన్‌మిషన్, స్వచ్ఛభారత్ మిషన్ పథకాల అమలుపై బుధవారం ఢిల్లీ నుంచి డీడీడబ్ల్యూఎస్ సెక్రటరీ సుమిత్‌జా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని ఆత్మకూరు, బండిఆత్మకూరు, రుద్రవరం తదితర మండలాల ఎస్టీ కాలనీలలో నీటి సరఫరాకు సంబంధించి 31 పనుల ప్రోగ్రెస్‌లో ఉన్నాయన్నారు. వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. నీటి సరఫరా చేసే పైప్‌లైన్‌లు పంపింగ్ నుంచి ఇంటి వరకు ఎక్కడా లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయితీల్లో క్లోరినేషన్ సిస్టమ్ పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

పరిశ్రమలు పెట్టుకునే వారికి ప్రోత్సాహం

డోన్ రూరల్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నూతనంగా పరిశ్రమలు పెట్టుకునే నిరుద్యోగ యువతకు ప్రభుత్వం రాయితీలు ఇస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మహబూబ్ బాషా తెలిపారు. బుధవారం పట్టణంలోని డోన్ పరిశ్రమల శాఖ కార్యాలయం ప్రాంగణంలో యువతీ యువకులకు నూతన పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. మహబూబ్ బాషా మాట్లాడుతూ నూతన పరిశ్రమల ఏర్పాటుకు బ్యాంకులలో లోన్ ఎలా పొందాలి.. ఏయే పరిశ్రమలు పెట్టుకోవాలి.. అనుమతుల కోసం ఏ విధంగా అధికారులను సంప్రదించాలి.. పరిశ్రమలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, తదితర అంశాలను వివరించారు. అలాగే ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంటు జనరేషన్ ప్రోగ్రాం స్కీం గురించి తెలియజేశారు. సమావేశంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్, ఏపీఎం బాబురావు, కన్సల్టెన్సీ అధికారి కృష్ణమూర్తి, డోన్ పరిశ్రమల అభివృద్ధి అధికారి శివప్రసాద్ పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల్లో అక్రమాలకు చెక్

- మొబైల్ బుక్ కీపింగ్ యాప్‌తో పారదర్శకత
- ఆర్థిక స్వావలంబనకు ముందడుగు

ఇకపై స్వయం సహాయక సంఘాల్లో అక్రమాలకు అవకాశమే లేదు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ బుక్ కీపింగ్ యాప్ 2.0ను అందుబాటులోకి తీసుకు రానుంది. ప్రతినెలా గ్రూప్ లీడర్ల సమక్షంలో జరిగే సమావేశాలను ఇందులో పొందుపరుస్తారు. పొదుపు, రుణాల చెల్లింపులు నమోదు చేస్తారు. ప్రతి సభ్యురాలు తన మొబైల్ యాప్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. ఈ యేడాది మార్చి నుంచి సంఘాల పొదుపు, బ్యాంకు రుణాలు, స్త్రీనిధి, ఉన్నతి తదితర రుణాలన్నింటినీ ఈ యాప్‌లో నమోదు చేస్తారు.



హాలహర్వి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పేద కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల్లో ఇప్పటి వరకు పలు అక్రమాలు జరిగాయి. సంఘాల లీడర్ల నుంచి వెలుగు సిబ్బంది సైతం చేతివాటం ప్రదర్శించిన సంఘటనలు అనేకం చూశాం. మహిళల నిరక్షరాస్యత, వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని బ్యాంకుల్లో రుణాలకు చెల్లించాల్సిన డబ్బును మింగేస్తున్న వారికి చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కొత్త యాప్‌తో శ్రీకారం చుట్టింది. మొబైల్ బుక్ కీపింగ్ సరికొత్త యాప్‌తో ప్రతి సంఘం లావాదేవీలతో పాటు సమావేశంలో నీటిని సులభతరంగా తెలుసుకునే విధంగా అందుబాటులోకి తెచ్చింది.

జిల్లాలో 32,045 సంఘాలు ఉన్నాయి. అందులో 3,20,450 మంది సభ్యులు ఉన్నారు. ప్రతిసారి ప్రతి సంఘం రూ.10 లక్షల కంటే మించి రుణాలు తీసుకుంటున్నారు. సంఘాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు, చెల్లింపుల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు శ్రీకారం చుట్టారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ బుక్ కీపింగ్ యాప్ 2.0ను తీసుకొచ్చింది. ప్రతినెలా గ్రూప్ లీడర్ల సమక్షంలో జరిగే సమావేశాలను ఇందులో పొందుపరిచి పొదుపు, రుణాల చెల్లింపులు ఇందులో నమోదు చేస్తారు. దీంతో ప్రతి సభ్యురాలు వారి వారి మొబైల్ యాప్ ద్వారా ప్రతి సభ్యురాలు తెలుసుకోవచ్చు.

- తెలుసుకోవడం ఇలా...

స్వయం సహాయక సంఘాల్లో యాప్ నమోదైన అనంతరం ప్రతి సభ్యురాలికి ఒక ఐడీ కేటాయిస్తారు. ఐడీ నంబర్ ద్వారా ఆర్థిక లావాదేవీలు సులభంగా తెలుసుకోవచ్చు. వెలుగు సిబ్బంది ప్రతి నెలా పొదుపు, రుణ చెల్లింపులు బ్యాంకులో జమ చేయాలి. వారు బ్యాంకులో జమ చేశారో.. లేదో.. యాప్ ద్వారా సులువుగా ఫోన్‌లోనే తెలుసుకునే అవకాశం కల్పించారు. పూర్తి వివరాలతో వాయిస్ మెసేజ్ రావడం విశేషం.

- అభ్యంతరాలుంటే ఫిర్యాదు చేయవచ్చు

ఈ యేడాది మార్చి నుంచి స్వయం సహాయక సంఘాల పొదుపు, బ్యాంకు రుణాలు, స్త్రీనిధి, ఉన్నతి తదితర రుణాలన్నింటినీ మొబైల్ బుక్ కీపింగ్ 2.0 యాప్‌లో నమోదు చేస్తారు. వాటి ఆధారంగా ఈ యేడాది ఏప్రిల్ నుంచి ప్రతి నెలా కొనసాగిన లావాదేవీలు ఈ యాప్‌లో కనిపిస్తాయి. చెల్లింపు విషయంలో తేడాలుంటే మొబైల్ యాప్‌లోనే ఫిర్యాదు చేయవచ్చు.

ఈ యాప్ ఎంతో మేలు



మొబైల్ బుక్ కీపింగ్ 2.0 యాప్ ఎంతో మేలు. హాలహర్వి మండలంలో 814 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. ఇందులో 8140 సభ్యులు ఉన్నారు. మా పొదుపు సంఘాల లావాదేవీలన్నింటినీ ఇంట్లోనే మొబైల్ యాప్ ద్వారా సమాచారం తెలుసుకుంటాం. చెల్లించిన రుణాలు సక్రమంగా ఉన్నాయా లేదోనని సభ్యులు సైతం తెలుసుకోవచ్చు. ఈ యాప్ ద్వారా అక్రమాలకు చెక్‌పెట్టారు.

- రోజాబీ, గూళ్యం గ్రామం, హాలహర్వి మండలం

యాప్ ద్వారా పలు ప్రయోజనాలు



ప్రభుత్వం పొదుపు సంఘాల్లో అవకతవకలు జరగకుండా మొబైల్ బుక్ కీపింగ్ 2.0 యాప్ ద్వారా పలు ప్రయోజనాలు ఉన్నాయి. ప్రస్తుతం సంఘాల సభ్యులకు రుణాలు చెల్లింపు విషయంలో అభ్యంతరం లేకుండా ఈ యాప్‌లో చూసుకోవచ్చు. అక్రమాలు జరిగితే వెంటనే ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే జిల్లా అధికారులకు సమాచారం వెళ్తుంది. ఈ యాప్ వినియోగంపై అందరికీ శిక్షణ ఇచ్చాం.

- నాగార్జున, వెలుగు ఏపీఎం, హాలహర్వి మండలం

కేంద్రీయ విద్యాలయం పనుల పరిశీలన

డోన్ టౌన్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో త్వరలో తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు కావాల్సినటువంటి మౌలిక వసతులను మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ బుధవారం పరిశీలించారు. రైతుమిత్ర కాలనీ నుంచి ప్రధాన గేటును ప్రారంభించుటకు కావాల్సిన సదుపాయాలను మున్సిపల్ డీఈ, ఏఈలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ మాలిక్, మున్సిపల్ డీఈ రఘు, ఏఈ సురేష్ ఉన్నారు.

కత్తితో యువకుడు హల్‌చల్

గడివేముల, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బిలకలగూడురు గ్రామంలో బుధవారం ఓ యువకుడు కత్తితో హల్‌చల్ చేశాడు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. అడ్డు చెప్పిన వారిపై కత్తితో బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో ప్రజలు పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించి యువకుడిపై ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఆకతాయిలు పెటరేగిపోతున్నారని వారు పోలీసులకు తెలిపారు. విద్యార్థినులు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఆయితాయిల ఆగడాలను అరికట్టాలని, అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా చర్యలు చేపట్టాలని ఎస్ఐ నాగార్జునరెడ్డిని వారు కోరారు.

7న సంపూర్ణ చంద్రగ్రహణం

- అహోబిలం ఆలయం మూసివేత

ఆళ్లగడ్డ, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా ఈనెల 7న అహోబిలం పుణ్యక్షేత్రంలో అన్ని ఆలయాలు మూసివేయనున్నట్లు ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాల్ స్వామి బుధవారం తెలిపారు. ఎగువ, దిగువ నరసింహస్వామి ఆలయాలను ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు మూసివేసి సోమవారం ఉదయం 6 గంటలకు సంప్రోక్షణ చేస్తామన్నారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తామని చెప్పారు. భక్తులు సహకరించాలని ఆయన కోరారు.

శ్రీశైలం డ్యాం ఇన్‌చార్జి ఎస్ఈగా బాలచంద్రారెడ్డి



శ్రీశైలం, సెప్టెంబరు3 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం డ్యాం ఇన్‌చార్జి ఎస్ఈగా బి.బాలచంద్రారెడ్డి నియమితులయ్యారు. ఈయన కర్నూలు జలవనరుల శాఖ ఎస్ఈ ఐజీ సర్కిల్‌లో పనిచేస్తారు. ఈనెల 4న బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది. కాగా శ్రీశైలం డ్యాం ఎస్ఈగా పనిచేసిన శ్రీరామచంద్రమూర్తి గత నెలలో పదవీ విరమణ పొందిన విషయం విదితమే.

కరువు నేలకు కన్నీళ్లు!

(5వ పేజీ తరువాయి)

ఆయకట్టుకు అందని సాగునీరు



పందికోన జలాశయం కుడి ప్రధాన కాలువకు 140 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పంట కాలువలు అసంపూర్తిగా ఉండడంతో చెరువులు నింపుతున్నారే తప్ప ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. ప్రధానంగా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల, కరివేముల, ప్యాలకుర్తి, తెర్నేకల్లు, ఉమ్మరాళ్ల, మాచాపురం, కొత్తపేట, ఈదుల దేవరబండ, దుప్పనగుర్తి, గోనెగండ్ల మండలంలో ఎర్రబాడు గ్రామాలకు సాగునీరు అందాలి. ప్రధాన కాలువలో నీటి ప్రవాహం ఉన్నా.. పొలాలకు మళ్లించుకోలేని దుస్థితి. రూ.210 కోట్లు ఇస్తే 45వేల ఎకరాలకు అదనంగా సాగునీరు అందు తుంది.. నిధులు ఇవ్వండని ఇంజనీర్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. కుప్పంకు నీళ్లు తీసుకెళ్లాలని ప్రధాన కాలువ విస్తరణకు రూ.3,500 కోట్లు వెచ్చించిన పాలక పెద్దలు కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో కరువు, వలసలు నివారించేందుకు రూ.210కోట్లలో అసంపూర్తి కాల్వలు పూర్తి చేయకపోవడం ఇదెక్కడి న్యాయం..? అంటూ కరువు రైతులు ప్రశ్నిస్తున్నారు.

మొదలైన జల జగడాలు

కృష్ణా జలాలు పల్లె చెంతకు చేరాయి.. డిస్ట్రిబ్యులరీలు, పిల్ల కాలువలు లేకపోవ డంతో రైతులు మోటార్ల ద్వారా పొలాలకు మళ్లిస్తున్నారు. అక్కడక్కడ కాలువకు అడ్డంగా వేసి నీటిని మళ్లిస్తుండడం, దిగువ రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుం డడంతో పలు గ్రామాల్లో జల జగడాలు మొదలయ్యాయి. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో జల జగడాలు ఎక్కడికి దారితీస్తాయో అని దేవనకొండ మండలానికి చెందిన ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువలు నిర్మిస్తే ఈ పరిస్థితి ఉండదని అంటున్నారు.

పిల్ల కాలువలు ఏవీ?

పత్తికొండ రిజర్వాయకు కుడి కాలువ కింద మద్దికుంట, దేవనకొండ పెద్ద చెరువు, చిన్న చెరువు, కొత్తపేట, ఓబులాపురం చెరువు, కరివేముల, ఎర్రబాడు పాత చెరువు, కొత్తచెరువు, మాచాపురం చెరువులను నింపుతున్నామని ఇంజనీర్లు తెలిపారు. చెరువులు సరే.. ఆయకట్టుకు సాగునీరు అందించే పిల్ల కాలువ పరిస్థితి ఏమిటీ..? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. పత్తికొండ, ఎమ్మిగనూరు ఎమ్మెల్యేలు కేఈ శ్యాంబాబు, బీవీ జయనాగేశ్వరరెడ్డి, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి బి.వీరభద్రగౌడ్‌లు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి రూ.210 కోట్లు మంజూరు చేయించి అసంపూర్తి డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువలు పూర్తిచేయాలని, లేదంటే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని పలువురు పేర్కొంటున్నారు.

ప్రతిపాదనలు పంపించాం



పత్తికొండ జలాశయం కుడి, ఎడమ కాలువ పరిధిలో పిల్ల కాలువలు, డిస్ట్రిబ్యూటరీలు, రోడ్ క్రాసింగ్ బ్రిడ్జిలు అసంపూర్తిగా ఉన్నమాట నిజమే. ఈ పనులకు రూ.210 కోట్లు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. రిజర్వాయర్ నుంచి 140 క్యూసెక్కులు విడుదల చేసి, చెరువులు నింపుతున్నాం.

● పాండురంగయ్య, ఎస్ఈ, హంద్రీ-నీవా ప్రాజెక్టు కర్నూలు సర్కిల్

అక్రమ ఎరువుల నిల్వపై కేసు నమోదు

పాణ్యం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): అక్రమ ఎరువుల నిల్వపై కేసు నమోదు చేసినట్లు పాణ్యం సీఐ కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం పాణ్యంలో విలేకరులతో మాట్లాడుతూ గత నెల 28 వ తేదీన గడివేముల మండలం కరిమద్దెల గ్రామానికి చెందిన ఆర్ బ్రహ్మానందరెడ్డి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 7.705 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేసిన సంఘటనలో బుధవారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గడివేముల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎరువులను అధిక ధరలకు అమ్మితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

వినాయకా.. సెలవిక..!

- నేడు కర్నూలులో గణేశ్ విగ్రహాల నిమజ్జనోత్సవం
- కేసీ కెనాల్ వినాయక ఘాట్, స్టాంటన్‌పురం కేసీ కెనాల్ వద్ద ఏర్పాట్లు
- రెండువేల మందితో పోలీస్ భద్రత



కర్నూలు కల్చరల్/ కర్నూలు క్రైం,/కర్నూలు అర్బన్/ కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కర్నూలు నగరంలో వినాయక చవితి వేడుక మొదలు, గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజుల పాటూ భక్తుల పూజలు అందుకున్న గణనాథుడు గురువారం 'ఇక సెలవంటూ...' వీడ్కోలు పలుకుతున్నాడు. నవరాత్రి వేడుకల్లో భాగంగా ఆబాలగోపాలాన్ని అలరింపజేసిన గణపతయ్య గంగమ్మ తల్లి ఒడికి చేరుకోనున్నాడు. నగరంలో 'గణేశ్ నవరాత్రి ఉత్సవాలు' గురువారం నాడు ముగియనుండగా, ఉత్సవ విగ్రహాలను నగర నడిబొడ్డున గల కేసీ కెనాల్ ఒడ్డున గల వినాయక ఘాట్‌లో నిమజ్జనం చేస్తున్నారు. గత 45 ఏళ్లుగా ఈ నిమజ్జనోత్సవాన్ని గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో, ఏటా నగర గణేశ్ మంటపాల నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. కాగా ఈ ఏడాది కూడా ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహించేందుకు జిల్లా అధికారులు చర్యలు చేపట్టారు. గణేశ్ నిమజ్జనోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నగరపాలక సంస్థ కమిషనర్ విశ్వనాథ్ కేసీ కెనాల్ ఘాట్ వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లాకు చెందిన రెవెన్యూ, విద్యుత్తు, నీటిపారుదల, మత్స్య, వైద్య ఆరోగ్య, మున్సిపల్ శాఖలకు చెందిన అధికారులు కేసీ కెనాల్, వినాయక ఘాట్ వద్ద తగిన ఏర్పాట్లు చేశారు.

● నాలుగు ప్రాంతాల నుంచి విగ్రహాల ఊరేగింపు...



నగరంలో మొదటగా ఉదయం 9 గంటలకు పాత నగరం నుంచీ విగ్రహాల ఊరేగింపు ప్రారంభిస్తారు. ఈ ఊరేగింపు రాజ్ విహార్ మీదుగా వినాయక్ ఘాట్ బయల్దేరుతుంది. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు బళ్లారి చౌరస్తా నుంచీ విగ్రహాల ఊరేగింపు మొదలవుతుంది. ఇది మొదటి ఊరేగింపుతో రాజ్ విహార్ వద్ద కలుసుకొని ఘాట్‌కు బయల్దేరుతుంది. మూడో ఊరేగింపు మధ్యాహ్నం 2 గంటలకు కల్లూరు చౌరస్తాలో మొదలై క్రిష్ణనగర్ మీదుగా బిర్లా సెంటర్ నుంచీ ఘాట్‌కు చేరుతుంది. నాలుగో ఊరేగింపు మధ్నాహ్నం 2 గంటలకు నంద్యాల చెక్‌పోస్టు నుంచీ ప్రారంభమై బిర్లా సెంటర్ మీదుగా కేసీ కెనాల్ ఘాట్‌కు చేరుకుంటాయి.

● పాతనగరం నుంచి ఊరేగింపు



జిల్లా యంత్రాంగం, గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9 గంటలకు శ్రీరాంబొట్ల దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన విగ్రహ మంటపం వద్ద పూజలు చేసి ఊరేగింపు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, భాగ్యనగర్ గణేశ్ మహోత్సవ సమితి గౌరవాధ్యక్షుడు జి. రాఘవరెడ్డి పాల్గొని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నగర మేయర్ బీవై రామయ్య, కలెక్టర్ పి.రంజిత్ బాషా, జేసీ డాక్టర్ బి. నవ్య, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి పాలొంటారు. పాతనగరంలోని వివిధ ప్రాంతాల నుంచీ గణనాథుడి ఉత్సవ విగ్రహాలు పాతబస్టాండు మీదుగా కోట్ల సర్కిల్, కిడ్స్ వరల్డ్ రాజ్ విహార్, కలెక్టరేట్ మీదుగా కేసీ కెనాల్ వినాయక ఘాట్‌కు చేరుకుంటాయి.

భారీగా పోలీస్ బందోబస్తు



పోలీసులకు సూచనలు ఇస్తున్న ఎస్పీ

గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని, నిమజ్జనానికి 2వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు మధ్య గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయ పరేడ్ మైదానంలో బందోబస్తు నిమిత్తం వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఆయన పలు సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు. గురువారం 1200 గణేష్ విగ్రహాలు నిమజ్జనం జరుగుతుందన్నారు. 2వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అలాగే 10 డ్రోన్ కెమెరాలు, 2 వేల సీసీ కెమెరాలు నిఘా ఉంచామని, రూఫ్‌టాప్ పికెట్స్, సైక్లింగ్ పోర్సు రిజర్వు, ఏపీఎస్‌పీ పోర్సు, పుషింగ్, లిఫ్టింగ్, స్పెషల్ పార్టీ పోలీసులను బందోబస్తుకు ఏర్పాటు చేశామన్నారు. అలాగే శుక్రవారం మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. అర్ధరాత్రి 12గంటల తర్వాత డీజేలకు అనుమతి లేదని, ఇందుకు నిర్వాహకులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

300 మంది కార్మికులు

నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం జరిగే వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నగరంలోని సత్యనారాయణ స్వామి ఆలయం, కొత్త అయ్యస్వామి ఆలయం, వినాయక గుడితో పాటు స్టాంటాన్‌పురం వద్ద మమతానగర్ సమీపంలోని కేసికెనాల్ వద్ద కలిపి మొత్తం ఆరు ఘాట్‌లను ఏర్పాటు చేశారు. 1,2 ఘాట్‌లను సత్యనారాయణస్వామి ఆలయం వద్ద, 3వ ఘాట్‌ను వినాయక గుడి సమీపంలో, 4,5 ఘాట్‌లను అయ్యప్పస్వామి ఆలయం వెనుక, 6వ ఘాట్‌ను స్టాంటాన్‌పురం మమతానగర్ కేసి కెనాల్ సమీపంలో ఏర్పాటు చేసి క్రేన్‌లను సిద్ధం చేశారు. ఈ మేరకు ఉద్యోగులకు విధులు కేటాయిస్తూ కమిషనర్ పి.విశ్వనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకోసం 300 మంది పారిశుధ్య కార్మికులను అందుబాటులో ఉంచారు.

ట్రాఫిక్ మళ్లింపు ఇలా :



వినాయక ఘాట్‌లో బోట్లు సిద్ధం చేసిన మత్స్యశాఖ అధికారులు

- ఆర్టీసీ బస్టాండు నుంచి రాజ్ విహార్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి, వినాయక ఘాట్, గాయత్రీ ఎస్టేట్ వరకు ఎటువంటి వాహనాలకు అనుమతులు ఉండదు. వాహనాల రాకపోకలకు నిషేదం.
- కర్నూలు ఆర్టీసీ బస్టాండు నుంచి ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలను బళ్లారీ చౌరస్తా మీదుగా కల్లూరు చెన్నమ్మ సర్కిల్, గుత్తి పెట్రోల్ బంక్, బిర్లా జంక్షన్, మద్దూరు నగర్ సర్కిల్, సీ.క్యాంపు మీదుగా నంద్యాలచెక్‌పోస్టు వైపు వాహనాలు రాకపోకాలు సాగించాలన్నారు.
- ఆత్మకూరు, నంద్యాల, నందికొట్కూరు, నంద్యాల చెక్‌పోస్టు వైపు నుంచి నగరంలోనికి వచ్చే వాహనాలు సీ.క్యాంపు, బిర్లాగేటు, గుత్తి పెట్రోల్ బంకు నుంచి కల్లూరు చెన్నమ్మ సర్కిల్, బళ్లారి చౌరస్తా మీదుగా ఆర్టీస బస్టాండుకు చేరుకుంటాయి.
- హైదరాబాదు గద్వాల, అలంపూరు నుంచి వచ్చే వాహనాలు తుంగభద్ర బ్రిడ్జి సంతోష్‌నగర్, బళ్లారి చౌరస్తా మీదుగా కర్నూలు ఆర్టీసీ బస్టాండుకు చేరుకుంటాయి.
- అనంతపురం, డోన్ నుంచి వచ్చే వాహనాలు గుత్తి పెట్రోల్ బంకు, బళ్లారి చౌరస్తా మీదుగా ఆర్టీసీ బస్టాండు చేరుకుంటాయి.
- నిమజ్జనం పూర్తయిన తర్వాత నిమజ్జన వాహనాలు దేవనగర్ మీదుగా కృష్ణానగర్, కల్లూరు బ్రిడ్జి మీదుగా బయటకు వెళుతాయి.

నేడు మద్యం దుకాణాలు బంద్

వినాయక విగ్రహాల నిమజ్జనం పురస్కరించుకుని గురువారం కర్నూలు నగరంలో మద్యం దుకాణాలను మూసి వేయాలని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ చంద్రహస్ ఆదేశించారు. నిమజ్జనం పూర్తయిన ప్రాంతాల్లో దుకాణాలు తెరుచుకోవచ్చన్నారు.

మతసామరస్యానికి ప్రతీకగా గణేశ్ ఉత్సవాలు

- రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్


గాంధీనగర్‌లో పూజలకు హాజరైన మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్

కర్నూలు కల్చరల్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): కర్నూలులో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. బుధవారం ఆయన నగరంలోని గాంధీనగర్‌లో వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో పూజలు నిర్వహించారు. టీజీ వెంకటేశ్ మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండప నిర్వాహకులు శ్రీధర్ బాబు, మల్లయ్య, ఆర్వేటి ప్రవీణ్, రాఘవేంద్ర, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

● **నరసింహారెడ్డి నగర్‌లో..** నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్‌లోని వినాయక మండపం వద్ద కార్పొరేటర్ ఎన్. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత ఎంతో ఉత్సాహ వాతావరణంలో గణేశ్ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయ మన్నారు. కమిటీ సభ్యులు శ్రీధర్, భరత్, రాహుల్, విజయ్, కిరణ్, ప్రేమ్, శ్రీను, సాయి శ్రీను, రాము, డీజే సాయి, మహేశ్ పాల్గొన్నారు.

గణపతి మండపాల్లో పెరిగిన సందడి

గణపతి మండపాల్లో 8వ రోజు భక్తుల సందడి పెరిగింది. గురువారం వినాయకుడిని నిమజ్జనో త్సవానికి తరలిస్తుండగా, చివరిరోజు మండ పాల వద్ద పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానం నిర్వహించారు. గాంధీ టవర్స్‌లోని మండపం వద్ద విద్యార్థులకు సామూహిక సరస్వతి పూజలు చేపట్టారు. పాతనగరం లోని పెద్ద మార్కెట్ వద్ద ఎల్కూరు గేట్ వద్ద ఏర్పాటు చేసిన మంటపం వద్ద కమిటీ నిర్వాహకులు కొప్పురపు లక్ష్మణ్, ఐ.శ్రీని వాసులు, రవికుమార్ రెడ్డిలు అన్నదానం చేశారు. ఈ మండపంలో కాళీయ మర్ధన, నరసింహావ తార మూర్తి గణపతి దర్శనమి స్తున్నారు. పెద్ద అమ్మవారిశాల వద్ద మూషికం పడవ నడుపున్న గణనాథుడు ఆకర్షణీయంగా కానవచ్చారు. సమాచారశాఖ కార్యాలయం ఆవరణలో పాత్రికేయులు ఏర్పాటు చేసిన పాత్రికేయ గణపతి ఆకర్షిస్తున్నాడు. నరసింహారెడ్డినగర్‌లో 44వ వార్డు ఎస్‌బీఐ కాలనీ, ఎల్ఐసీ కాలనీల ప్రాంతంలో బాల వినాయక సంఘం ఏర్పాటు చేసిన వ్యాసమహాముని, రుషీ సమేత వినాయకుడు ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నాడు. బుధవారం సంఘ నిర్వాహకులు పి.ప్రభాకర్‌రావు, దినేష్‌కుమార్, తేజ, శ్యామల, వనజాక్షిలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాతనగరంలో రెండో వార్డు సుబేదారి వీధిలో నరసింహమూర్తి గణపతి భక్తులను అలరి స్తున్నాడు.


గాంధీటవర్స్ అపార్ట్‌మెంట్‌లో సరస్వతి పూజ


నగరంలో కొలువు దీరిన వినాయకుడు


నరసింహారెడ్డి నగర్‌లో వినాయకుడి వద్ద భక్తులు

రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకుల మృతి

- తల్లికి, పెద్ద కుమారుడికి గాయాలు


విజయుడు, ప్రసాద్ (ఫైల్)

ప్యాపిలి సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దపూదిల్ల గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకులు మృతి చెందారు. వివరాలివీ.. ప్యాపిలి మండలం చిన్నపూదిల్ల గ్రామానికి చెందిన విజయుడు(50), లక్ష్మీదేవి దంపతులకు పెద్దకుమారుడు రవి, చిన్న కుమారుడు ప్రసాద్(25). విజయుడు వ్యవసాయ పనులు చేసుకుని జీవనం చేసేవారు. చిన్న కుమారుడు ప్రసాద్ ప్యాపిలిలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో గుమాస్తాగా పనిచేస్తున్నాడు. తండ్రి విజయుడు, చిన్న కుమారుడు ప్రసాద్ ఒక బైకుపై, తల్లి లక్ష్మీదేవి, పెద్దకుమారుడు రవి ఒక బైకుపై పని నిమిత్తం బుధవారం బైకుపై ప్యాపిలికి బయలు దేరారు. అయితే మార్గమధ్యంలోని పెద్దపూదిల్ల గ్రామ సమీపంలోని పెద్దమ్మ గుడి వద్ద ఎదురుగా వస్తున్న వాహనం వీరి బైకులను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. విజయుడు, రవి తీవ్రంగా గాయపడగా.. లక్ష్మీదేవి స్వలంగా గాయపడ్డారు. వీరందరినీ కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే విజయుడు చికిత్స పొందుతూ మృతి చెందారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుసూదన్ తెలిపారు.

బైక్ అదుపుతప్పి ఒకరు..

నందికొట్కూరు రూరల్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): నందికొట్కూరు మండలంలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామం సమీపంలో బుధవారం బైక్ అదుపుతప్పి ఓ వ్యక్తి మృతి చెందాడు. బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐ తిరుపాలు తెలిపిన వివరాలివీ.. కర్నూలు వద్ద ఉన్న భూపాల్ నగర్‌కు చెందిన మహబూబ్ బాషా(32) నందికొట్కూరు వైపుగా వెళ్తుండగా బైక్ అదుపుతప్పి కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి..

కర్నూలు క్రైం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బళ్లారి చౌరస్తా సమీపంలోఉన్న సూరజ్ గ్రాండ్ హోటల్ సమీపంలో విద్యుత్‌ఘాతానికి గురై రామ్మోహన్ (56)అనే వ్యక్తి మృతి చెందాడు. కర్నూలు నగరంలోని సున్నంవీధికి చెందిన ఈయన 25 ఏళ్లుగా ఎస్ఎల్‌వీ కేబుల్ నెట్‌వర్క్‌లో ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. గణేష్ నిమజ్జనం సందర్భంగా కేబుల్ వైర్లు అడ్డు లేకుండా చూసేందుకు బుధవారం సాయంత్రం బళ్లారి చౌరస్తా సమీపంలో ఉన్న సూరజ్ గ్రాండ్ హోటల్ పక్కన ఉన్న కరెంటు స్తంభాన్ని ఎక్కాడు. ఆ సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి కింద పడ్డాడు. తలకు తీవ్రంగా గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భార్య మంజుల, కుమారుడు, కుమార్తె సంతానం.

నీటి కుంటలో పడి..

ఆలూరు(చిప్పగిరి), సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): చిప్పగిరికి చెందిన ఓ వ్యక్తి బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి మృతి చెందాడు. వివరాల మేరకు.. గ్రామానికి లక్ష్మన్న, లక్ష్మీదేవి వేపమాను సోమశేఖర్(31) సెంట్రింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. రోజూ మాదిరిగానే పనికి వెళ్లాడు. తర్వాత మరుగుదొడ్డికి వెళ్లిన సోమశేఖర్ ఎంతసేపటికీ తిరిగి రాలేదు. అక్కడున్న కూలీలు, కుటుంబ సభ్యులు గాలించారు. నీటికుంట వద్దకు వెళ్లినట్లు తెలియడంతో బంధువులు, గ్రామస్తులు గుంతలో దిగి గాలించగా సోమశేఖర్ మృతదేహం లభ్యమైంది. మృతుడికి భార్య కళ్యాణితోపాటు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం ప్రభుత్వం మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

వ్యక్తి దారుణ హత్య

ఆస్పరి, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని తోగలగల్ గ్రామంలో ఓ వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. సీఐ గంగాధర్ తెలిపిన వివరాలివీ.. మండలంలోని తోగలగల్ గ్రామానికి చెందిన అహోబిలం(33) బుధవారం భార్య గంగమ్మ, ఇద్దరు పిల్లలు పుట్టినిల్లు అయిన కలపరి గ్రామానికి వెళ్లారు. సాయంత్రం అహోబిలం తోగలగల్‌కు తిరుగు పయనమయ్యాడు. దొడగొండ సమీపంలో దుండగులు గొంతు కోసి రోడ్డు సమీపంలో పడేశారు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అహోబిలం అనే వ్యక్తికి భార్య గంగమ్మతో పాటు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. అన్ని కోణాలు దర్యాప్తు చేస్తున్నామని, తోగలగల్ ఫ్యాక్షన్ గ్రామం కావడంతో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని సీఐ తెలిపారు.

యువకుడి అనుమానాస్పద మృతి

ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): పట్టణం లోని సోమప్పనగర్‌కు చెందిన బోయ వీరేంద్ర (19) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పట్టణ ఏఎస్ఐ కిష్టప్ప తెలిపిన వివరాలివీ.. వీరేంద్ర తండ్రితో పాటు ఆటో నడుపుతూ జీవిస్తున్నారు. వీరేంద్ర తల్లిదండ్రులు దైవ దర్శ నం కోసం అరుణాచలం వెళ్లారు. ఇంట్లో అవ్వ, తమ్ముడు నిద్ర పోతున్న సమయంలో అర్ధరాత్రి వీరేంద్ర అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకొని కనిపించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. కుటుంబ సభ్యులకు అనుమానం ఉన్నట్లు చెప్పారని, రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన తర్వాత కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలి

9న రైతాంగ సమస్యలపై నిరసన

- వైసీపీ కర్నూలు, నంద్యాల అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి


మాట్లాడుతున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): వరదల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారాన్ని రైతులకు వెంటనే అందిం చాలని నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలు నగరంలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 9న నంద్యాల జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో రైతు సమస్యలపై రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు ఇస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా సరఫరా చేయడం లేదని, దెబ్బతిన్న పంట లకు నష్టపరిహారం, గిట్టుబాటు ధర అందించడంలో విఫలం చెందిందన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల్లోనే రైతులకు గిట్టుబాటు కల్పించి పంటలు కొనుగోలు చేసేదన్నారు. రైతులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పొగాకు, మామిడి, మిర్చి, టమోటా, ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని విమర్శించారు.


మాట్లాడుతున్న ఎస్వీ మోహన్‌రెడ్డి

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రైతుల ఇక్కట్లు, రైతుల సమస్యలపై ఈ నెల 9న వైసీపీ నిరసన చేపడుతున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. నగరంలోని ఎస్వీ కాంప్లెక్స్‌లోని సమావేశ భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. యూరియా కొరతతో రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో టీడీపీ నాయకులు రేషన్ బియ్యం, ఇసుక మద్యాన్ని వ్యాపారంగా చేసుకున్నారని, చివరకు యూరియాపై కూడా కమీషన్ కోసం రైతులను వేధిస్తున్నారని అన్నారు. సమావేశంలో కోడుమూరు ఇన్‌చార్జి ఆదిమూలపు సతీష్, కార్పొరేటర్లు ఎస్‌టీ షేక్ అహ్మద్, జుబేర్ అహ్మద్, నాయకులు తెర్నేకల్ సురేంద్రరెడ్డి, షరీఫ్, కిషన్, కంతూ పాల్గొన్నారు

నర్సింగ్ విద్యార్థిని లాక్కెళ్లిన మహిళ



నర్సింగ్ విద్యార్థిని లాక్కెళ్తున్న మహిళ

కర్నూలు హాస్పిటల్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఓపీ టికెట్ కోసం ఓ మహిళ జీఎన్ఎం స్టూడెంట్ షర్ట్ కాలర్ పట్టుకుని లాక్కెళ్లడం కలకలం రేపింది. హాస్పి టల్ ఓపీ కావాలంటే ఆధార్ తప్పనిసరిగా ఉండాలి. బుధవారం హాస్పిటల్‌కు వచ్చిన ఓ మహిళ ఓపీ ఇవ్వాలని నర్సింగ్ స్టూడెంట్‌ను కోరింది. ఆధార్ అప్‌డేట్ కాలేదని టోకెన్, ఫోన్ తెచ్చుకోవాలని నర్సింగ్ స్టూడెంట్ చెప్పింది. ఫోన్‌లో ఓటీపీ నెంబర్ వచ్చిందని, అది చెబితే ఓపీ ఇస్తారని చెప్పింది. ఫోన్ తన దగ్గర లేదని, భర్త దగ్గర ఉందని మహిళ చెప్పింది. ఓపీ కోసం వస్తే ఇక్కడికి.. అక్కడికి వెళ్లాలని తిప్పుతున్నారని రోగి ఆగ్రహంతో నర్సింగ్ స్టూడెంట్ కాలర్ పట్టుకుని లాక్కెళ్లింది. దీంతో నర్సింగ్ విద్యార్థులు, రోగులు మహిళను అడ్డుకున్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ డా.కిరణ్ కుమార్, ఔట్‌పోస్టు పోలీసుల సహకారంతో ఘటన స్థలానికి చేరుకుని సమస్యను సర్దుబాటు చేశారు. హాస్పిటల్ అధికారులు ఓపీ కోసం వచ్చే రోగుల ఇబ్బం దులు పడకుండా నివారణ చర్యలు చేపట్టలని కోరుతున్నారు.

వెల్దుర్తిలో డెంగీ పంజా

- చికిత్స పొందుతున్న ముగ్గురు బాధితులు
- ఇటీవలే బాలిక మృతి
- 15 రోజుల్లో మొత్తం 9 కేసులు

వెల్దుర్తి టౌన్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని డెంగీ కేసులు నమోదు కావడం కలకలం రేపుతోంది. స్థానిక సీహెచ్‌సీలో మూడు కేసులు నమోదయ్యాయి. పట్టణంలో మూడు రోజుల క్రితం ఒకరు, మంగళవారం ఒకరు, బుధవారం మరొకరు ఆసుపత్రిలో చేరినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. పదిహేను రోజుల్లో 9 కేసులు రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు చొరవ తీసుకుని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నిధుల నిర్వహణపై సమీక్ష

గూడూరు, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): 15వ ఆర్థిక సంఘం నిధుల నిర్వహణపై జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి జి.నాసరరెడ్డి సమీక్ష నిర్వహించారు. బుధవారం గూడూరు మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఆడిట్ అబ్జెక్షన్లు, ఈ ఆఫీసు నిర్వహణ, కార్యాలయ సంబంధిత రికార్డుల నిర్వహణ, 15వ ఆర్థిక సంఘం నిధుల నిర్వహణ అంశాలపై తనిఖీ చేసి సమీక్షించారు. ఈవోఆర్డీ మధులత, పరిపాలనాధికారి అయూబ్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్ రమణమ్మ, జూనియర్ అసిస్టెంట్ అనూరాధ, టైపిస్టు మహబూబ్ బాషా పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో నాసర రెడ్డి

హౌస్ సర్జన్లు, నర్సుల మధ్య వివాదం

- ఎఫ్‌ఎం-7లో ఇంజెక్షన్లు వేయకుండా నిర్లక్ష్యం
- మహిళా రోగుల ఫిర్యాదుతో విచారణ

కర్నూలు హాస్పిటల్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఫిమేల్ మెడికల్-7 యూనిట్‌లో మహిళా రోగులకు మంగళవారం రాత్రి ఇంజెక్షన్ వేయలేదు. రోగులకు ఇంజెక్షన్లు వేసే విషయంలో హౌస్ సర్జన్లు, నర్సుల మధ్య వివాదం నెలకొంది. క్యాజువాల్టీలో విపరీతమైన పని ఉందని, ఇంజెక్షన్లు వేయాలని మంగళవారం రాత్రి హౌస్ సర్జన్లు నర్సింగ్ సిబ్బందికి సూచించారు. అయితే ఇంజెక్షన్లు వేయడం తమ పని కాదని, ఇతర పనులు ఉన్నాయని చెప్పారు. ఇద్దరి మధ్య సమన్వయంలేకపోవడం మంగళవారం రాత్రి ఎఫ్‌ఎం-7 యూనిట్‌లోని మహిళ రోగులకు ఇంజెక్షన్లు వేయలేదు. బుధ వారం ఉదయం వార్డుకు వచ్చిన మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెస ర్‌కు తమకు రాత్రి ఇంజెక్షన్లు వేయలేదని రోగులు ఫిర్యాదు చేశారు. దీంతో యూనిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సీఎస్ఆర్ఎంవో డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ సీఎస్ఆర్ఎంవో డాక్టర్ పద్మజ, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రీబాయి విచారించారు.


మహిళల మెడికల్ వార్డులో విచారిస్తున్న అధికారులు

మహిళ ఆత్మహత్య

గూడూరు, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): చనుగొండ్ల గ్రామానికి చెందిన మంజుల (22) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ చిరంజీవి తెలిపిన మేరకు వివరాలివీ.. గోనెగండ్ల గ్రామానికి చెందిన మంజులకు గూడూరు మండలం చనుగొండ్ల గ్రామానికి చెందిన మనోహర్‌తో వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం. అయితే గత కొన్ని రోజులుగా మంజుల కడుపునొప్పితో బాధపడుతుండేది. ఈ క్రమంలో బుధవారం ఇంట్లో ఉరి వేసుకుంది. మంజుల సోదరుడు వీరన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మొక్కజొన్న పంటలు ధ్వంసం

- అడవి పందుల దాడి నుంచి కాపాడాలని రైతుల వినతి


పంటను చూపుతున్న రైతు నాగన్న

ఆత్మకూరు రూరల్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లకాలువ గ్రామశివార్లలో నాగయ్య, ప్రకాశం అనే రైతులకు చెందిన పంట పొలాల్లో మంగళవారం రాత్రి అడవి పందులు పంటపై దాడి చేసి పంటలను ధ్వంసం చేశాయి. సుమారు 4 ఎకరాల్లో కంకి దశలో ఉన్న పంటను తాము నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమ పంటలకు అడవి పందుల బారి నుంచి రక్షణ కల్పించాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికైనా అటవీ అధికారులు అడవి పందులు తమ పంట పొలాల్లోకి రాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. అడవి పందుల వల్ల నష్టపోయిన తమ పంటలను అటవీ అధికారులు తక్షణమే పరిశీలించి, నష్టపోయిన తమ పంటలకు పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

నిత్యావసరాలు సక్రమంగా అందించాలి: జేసీ



డీలర్‌తో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నవ్య

సి.బెళగల్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): నిత్యావసర సరుకులు కార్డుదారులకు సక్రమంగా అందించాలని జాయింట్ కలెక్టర్ నవ్య డీలర్లను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని 6వ చౌకదుకాణాన్ని ఆమె తనిఖీ చేశారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కార్డుదారులకు అందాల్సిన నిత్యావసర సరుకుల పంపిణీలో తేడాలు వస్తే డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మండల కేంద్రంలో రోడ్డుకిరువైపులా అడ్డుగా ఉన్న బంకులను, బస్టాండ్ ఆవరణలో ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్న బంకులను తొలగించాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో పదిరోజులలో సీసీ రోడ్డు పనులు చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించారు. జేసీ వెంట తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రాణెమ్మ, పౌరసరఫరాల డీటీ నవీన్ ఉన్నారు.

7న సుంకులమ్మ ఆలయం మూసివేత

గూడూరు, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): సంపూర్ణ చంద్ర గ్రహణం పురస్కరించుకొని ఈనెల 7వ తేదీన కె నాగలాపురం సుంకులాపరమేశ్వరి అమ్మవారి ఆలయం తలుపులను మధ్యాహ్నం 12గంటల నుంచి మూసి వేసి దర్శనం నిలిపి వేస్తున్నట్లు ఆలయ ఈవో రాధాకృష్ణ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తిరిగి 8న తెల్లవారు జామున 5 గంటలకు ఆలయం తలుపులు తెరిచి ఆలయంలో శుద్ధి, సంప్రోక్షణ, ప్రాతఃకాల ఆరాధనలు నిర్వహించి, అనంతరం భక్తులకు యథావిధిగా అమ్మవారి దర్శనం కల్పిస్తామని ఈవో తెలిపారు.

10న మండల సర్వసభ్య సమావేశం

ఓర్వకల్లు, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 10వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు బుధవారం తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ తిప్పన్న అధ్యక్షతన వహిస్తారన్నారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి హాజరవుతారన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు వాటి పురోగతిపై సమీక్ష ఉంటుందన్నారు. అధికారులు ప్రగతి నివేది కలతో హాజరు కావాలన్నారు. ఈసమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు తగవు

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డిపై గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అనుచిత వ్యాఖ్యలు తగవని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. రైతులకు అండగా నిలిచిన ప్రభాకర్‌రెడ్డిపై రాయడానికి వీలుకాని బాష వాడటం శోచనీయమన్నారు. ఆలూరు, చిప్పగిరి, ఆస్పరి తదితర ప్రాంతాలలో రైతుల భూములను బలవంతంగా తీసుకుంటుంటే ఒక్క మాట మాట్లాడని నీవు రాష్ట్రంలో బలవంతపు సేకరణకు వ్యతిరేకంగా పోరాడే రైతు సంఘం నాయకులని ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. తక్షణమే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

● గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాక ర్‌రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని సీపీ ఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతపల్లి గ్రామంలో సోలార్‌పేరుతో బలవంతంపు భూసేకరణ చేస్తున్న సోలార్ కంపెనీకి వ్యతిరేకంగా రైతులకు అండగా నిలుస్తున్న ప్రభాకర్‌రెడ్డిని ఫోన్‌లో బెదిరించడం సరైన పద్ధతి కాదన్నారు.

కల్లూరు: రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డిపై గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అనుచిత వ్యాఖ్యలు తగదని ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి కె.మధు ఒక ప్రకటనలో ఖండించారు. రైతుల భూములను బలవంతంగా తీసుకుం టుంటే వారికి అండగా నిలవాడానికి వచ్చిన ప్రభాకర్‌రెడ్డిపై దూషణలు చేయడం సరికాదన్నారు.

ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలి: టీడీపీ



మాట్లాడుతున్న టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి

ఓర్వకల్లు, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు విమర్శలు మానుకోవాలని టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి హితవు పలికారు. బుధవారం ఓర్వకల్లులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. వాటిని చూసి ఓర్వలేక వైసీపీ నాయ కులు విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులకు సమృద్ధిగా ఇస్తున్నామని అన్నారు. ఉల్లి రైతులకు కూడా క్వింటం రూ.1,200 గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల్లో కూరుకుపోయారన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, విద్యార్థులకు సన్నబియ్యం, నాణ్యమైన పుస్తకాలు, బ్యాగులు ఇచ్చిందన్నారు. వీటన్నింటినీ చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు ఆరో పణలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో నాయకులు తిప్పాయపల్లె సుధాకర్‌రెడ్డి, స్వామిరెడ్డి, కొమరోలు భాస్కర్‌రెడ్డి అబ్దుల్లా, కురువ నాగరాజు పాల్గొన్నారు.

యూరియా అక్రమంగా నిల్వ చేస్తే చర్యలు

ఓర్వకల్లు, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): యూరియాను అక్రమంగా నిల్వ చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ సునీల్ కుమార్ హెచ్చరించారు. బుధవారం ఓర్వకల్లులో దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాల యజమానులు ఎరువులను కృత్రిమ కొరత సృష్టిస్తే సహించమన్నారు. ఎరువులను రైతులకు నిర్ణీత ధరకే విక్రయించాలన్నారు. ప్రభుత్వం యూరియాను రైతులను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. దుకాణాలకు ప్రభుత్వ అనుమతులు కలిగి ఉండా లన్నారు. పోలీసులు, షాపుల యజమానులు పాల్గొన్నారు.

గణేశ్ శోభాయాత్రకు ఏర్పాట్లు పూర్తి

విద్యుత్ శాఖ ఎస్ఈ ఉమాపతి



అధికారులతో మాట్లాడుతున్న ఎస్ఈ ఉమాపతి

కల్లూరు, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): గణేశ్ శోభాయాత్రకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్ఈ ఎం.ఉమాపతి తెలిపారు. బుధవారం కర్నూలు డివిజన్ విద్యుత్‌శాఖ కార్యాలయంలో డ్యూటీ అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. ఎస్ఈ మాట్లాడుతూ గురువారం నగరంలో జరగనున్న వినాయక విగ్రహాల ఊరేగింపు, నిమజ్జ నంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకో వాలన్నారు. నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు 200 మంది సిబ్బం దిని ఏర్పాటు చేశామని, శోభాయాత్రకు ఆటంకాలు లేకుండా నగరంలో రూ.1.25 కోట్లతో నాలుగు టవర్లు, 110-11 మీటర్లు, 106-9.1 మీటర్ల కరెంటు స్తంభాలు వేశామని ఎస్ఈ తెలిపారు. ఊరేగింపు సమయంలో విద్యుత్ అంత రాయం కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. శోబాయాత్ర జరిగే ప్రధాన కూడళ్లు, మెయిన్ సెంటర్లలో వర్టికల్ క్లియరెన్స్, 11 కెవీ ఎల్‌టీ లైన్లు అత్యవసర పరిస్థితుల్లో ఆఫ్ చేసి విగ్రహాలు దాటించాలని సూచించారు. శోబాయాత్ర జరిగే సమయంలో అత్యవసర పరిస్థితుల్లో భద్రత కారణాల వల్ల కరెంట్ సరఫరాను నిలిపివేస్తామని, ప్రజలు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఎస్ఈ కోరారు. విద్యుత్‌శాఖ కంట్రోల్ రూమ్ నంబరు 08518-221919కు ఫోన్ చేసి ప్రజలు సమాచారం తెలపాలన్నారు. కార్యక్రమంలో డీఈ శేషాద్రి, ఏడీఈలు నాగప్రసాద్, చంద్రమోహన్, సుబ్బన్న, ఏఈఈలు పాల్గొన్నారు.

నిమజ్జనం ఊరేగింపులో డీజే వద్దు

గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి ప్రతినిధుల విజ్ఞప్తి



మాట్లాడుతున్న గోరంట్ల రమణ

కర్నూలు కల్చరల్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): నగరంలో గురువారం నిర్వహించే గణేశ్ నిమజ్జనం ఊరేగింపులో అత్యధిక శబ్దాలు చేసే డీజే సౌండ్స్ పెట్టవద్దని గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. బుధవారం నగరంలోని కేసీ కెనాల్ వినాయక ఘాట్‌లోని వినా యక మందిర సమావేశ హాలులో డీజే సౌండ్ సిస్టమ్స్ యజమానులతో సమావేశం నిర్వహించారు. గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి జిల్లా కార్యదర్శి గోరంట్ల రమణ మాట్లాడుతూ నిమజ్జనం ఊరేగింపులో భక్తి పాటలను తక్కువ మోతాదు సౌండ్స్‌తో పెట్టాలని, అశ్లీల పాటలను పెట్టారాదన్నారు. సమితి సంఘటన కార్యదర్శి డాక్టర్ ఎం. నాగఫణిశాస్త్రి మాట్లాడుతూ ఆసుపత్రులు, చిన్నపిల్లలు, వృద్ధులు ఉన్న చిన్న చిన్న సం దుల్లో అధిక శబ్దాలు పెట్టరాదన్నారు. డీజేల నిర్వాహకులు అశ్లీల పాటల విషయంలో మంటపాల నిర్వాహకుల నుంచి ఒత్తిడి ఎదురైతే కేంద్ర సమితికి సమాచారం ఇవ్వాలని, పోలీసుల సహకారంతో కట్టడి చేస్తామని తెలిపారు. సమితి నిర్వాహకుడు మాళిగి భానుప్రకాశ్, డీజే అసోసియేషన్ అధ్యక్షుడు రఫీ, రవి ప్రకాశ్‌రెడ్డి, నరేష్, రాజుగౌడ్, రాజ్‌కుమార్, సతీష్, మహేష్, చిన్న పాల్గొన్నారు.

పనితీరు మెరుగుపర్చుకోవాలి

కార్పొరేషన్ కమిషనర్ విశ్వనాథ్



మాట్లాడుతున్న కమిషనర్ విశ్వనాథ్

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య సిబ్బంది పనితీరు మెరుగుపర్చుకోవాలని, లేకపోతే చర్యలు తప్పవని కార్పొరేషన్ కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరించారు. బుధవారం స్థానిక ఎస్‌బీఐ కాలనీలోని సమా వేశ భవనంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా స్పార్టన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగ నివారణ, చెత్త సేకరణ వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంపై చర్చించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరాన్ని రాష్ట్రంలోనే స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలబెట్టేలా పారిశుధ్య సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అలాగే ట్రేడ్ లైసెన్సు బకాయిల వసూళ్లలో ఆలస్యం చేయకూడదన్నారు. కార్యక్రమలో అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ప్రజారోగ్య అధికారి కె.విశ్వేశ్వరరెడ్డి, శానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు, సీఎంఎం భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోండి: ఆర్డీవో

కర్నూలు రూరల్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): కర్నూలు రెవెన్యూ డివిజనల్ పరిధిలో ఉన్న రూరల్, అర్బన్ ప్రాంతాల్లో నిరుపేదలు ఇంటి స్థలం కోసం గ్రామ, వార్డు సచివాలయ కార్యాలయాల్లో దరఖాసు చేసుకోవాలని కర్నూలు ఆర్డీవో కిడారి సందీప్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో ఎంఎస్ నెంబరు 23 ప్రకారం రూరల్‌లో మూడు సెంట్లు, అర్బన్‌లో రెండు సెంట్లు ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఇప్పటికి వరకు ఎలాంటి నివాస స్థలం లేని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో సూచించారు.

త్వరలో రూట్ కెనాల్ వైద్యసేవలు

జీజీహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు



అదనపు డీఎంఈగా పదోన్నతి పొందిన సూపరింటెండెంట్‌ను అభినందిస్తున్న ఆస్పత్రి ఏడీ మినిస్టీరియల్ సిబ్బంది

కర్నూలు హాస్పిటల్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): కర్నూలు సర్వజన ఆస్పత్రిలో త్వరలో డెంటల్ విభాగంలో రోగులకు రూట్ కెనాల్ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల రెగ్యులర్ సూపరింటెండెంట్‌గా అడిషినల్ డీఎంఈగా పదోన్నతి పొందిన ఆయన్ను సీఎస్ఆర్ఎంవో వెంకటరమణ ఆసుపత్రి ఏడీ మల్లేశ్వ రమ్మ, ఏడీ శ్రీనివసులు, మినిస్టీరియల్ స్టాఫ్ అభినందనలు తెలిపారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ చాలా రోజుల నుంచి పెండింగ్‌లో ఉన్న రూట్ కెనాల్ చికిత్సకు సంబంధించిన పరికరాల కొనుగోలుకు కలెక్టర్ రూ.4.80 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. ఈహెచ్ఎస్ ఉద్యోగులు కూడా ఈ సేవలను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. తనకు అడిషినల్ డీఎంఈగా పదోన్నతి లభించడం సంతోషంగా ఉందన్నారు.

సంతకాల సేకరణ



జిల్లా కోర్టు ఆవరణలో సంతకాలు సేకరిస్తున్న న్యాయవాదులు, సాధన సమితి నాయకులు

కర్నూలు లీగల్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాను దామోదరం సంజీవయ్య జిల్లాగా పేరు మార్చాలని కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్ చౌదరి, ప్రధాన కార్యదర్శి కే.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం న్యాయవాదులు సంతకాలను సేకరించారు. న్యాయవాదులు మాట్లాడుతూ దివంగత దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, ఆయన సేవలకు గుర్తింపుగా కర్నూలు జిల్లాను దామోదరం సంజీవయ్య జిల్లాగా పేరు మార్చాలని డిమాండ్ చేశారు. అనంతరం దామోదరం సంజీవయ్య జిల్లా సాధన సమి తి గౌరవాధ్యక్షుడు నక్కలమిట్ట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి దాసరి రామశేషయ్య, కన్వీనర్ జేవీ కృష్ణయ్య మాట్లాడారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారుడు దామోదరం రాధాకృ ష్ణమూర్తి, సాధన సమితి నాయకుడు డా.గోవర్ధన్ వర్మ పాల్గొన్నారు.

ఎర్రదొడ్డి చెరువుకు జలకళ



చెరువులో నీటిని పరిశీలిస్తున్న డీఈ, ఏఈ, టీడీపీ నాయకులు

కోడుమూరు రూరల్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రదొడ్డి చెరువుకు జలకళ సంతరించుకుంది. డీసీ చైర్మన్ కున్నూరు చంద్రశేఖర్, డబ్ల్యూయూఏ ప్రెసిడెంట్ మేకల శంకర్, టీడీపీ నాయకులు కున్నూరు మధుసూదన్‌నాయుడు, అరుణ్‌కుమార్ ప్రజలతో కలిసి చెరువుకు నీటి ఆవశ్యకతపై కేడీసీసీ చైర్మన్ విష్ణువర్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారు ఇరిగేషన్ అధికారులకు సమస్య పరిష్కరించాలని సూచించారు. ఈ మేరకు ఎల్లెల్సీ నీటిని గోరంట్ల మేజర్ ద్వారా నీటిని మళ్లించారు. చెరువు దాదాపు 75 శాతం నిండిపోవడంతో బుధవారం డీఈ సుబ్బరాయుడు, ఏఈ దుర్గాభవాని పరిశీలించారు.

ఎస్‌జీఎఫ్ కార్యదర్శిగా కృష్ణ



కర్నూలు స్పోర్ట్స్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా అండర్-14, 17 స్కూల్ గేమ్స్ కార్యదర్శిగా టి.కృష్ణ ఎంపికయ్యారు. ప్రస్తుతం ఈయన జడ్పీహెచ్ఎస్ పర్ల (కల్లూరు మండలం) విధులు నిర్వ హిస్తున్నారు. ఈయన ఎంపికపై జిల్లా పీఈటీ సంఘం ప్రతినిధులు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్

కర్నూలు కలెక్టరేట్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): జల్‌జీవన్ మిషన్ పను లను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రంజిత్ బాషా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఢిల్లీ నుంచి జల్ జీవన్ మిషన్ అమలుపై అదనపు కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. జిల్లాలో జల్ జీవన్ మిషన్ పథకం కింద ఇంటింటి కొళాయి కనెక్షన్లు 64 శాతం పూర్తి చేశామని కలెక్టర్ జల్‌జీవన్ మిషన్ అదనపు కార్యదర్శికి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. కొళాయి కనెక్షన్లు కార్యాచరణ, నీటి నాణ్యత పర్యవేక్షణను ఆర్‌డబ్ల్యూఎస్ యాప్ ద్వారా పీఆర్‌వన్ యాప్ ద్వారా పర్యవేక్షణ చేయాలని, అందుకు సంబంధించిన నివేదికలు తనకు సమర్పించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్‌ను ఆదేశించారు.

మండలాల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించాలి: జిల్లాలో యాస్పిరేషనల్ బ్లాక్స్‌గా ఎంపికైన మండలాల అభివృద్ధికి ప్రతిపాదనలను రూపొందించాలని కలెక్టర్ రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం యాస్పిరేషనల్ బ్లాక్స్ అభివృద్ధి అంశంపై ఢిల్లీ నుంచి నీతి అయోగ్ సీఈవో బి.వీఆర్ సుబ్రహ్మణ్యం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని హోళగుంద, మద్దికెర, చిప్పగిరి (యాస్పిరేషనల్ బ్లాక్స్) మండలాల్లో ఇప్పటికే పలు అభివృద్ధి పనులను చేపట్టి అవార్డులు సాధించారన్నారు. కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో నాసరరెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి పాల్గొన్నారు.

కౌన్సెలింగ్ జరపాలి: ఏఐఎస్ఎఫ్



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

కర్నూలు అర్బన్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): పీజీ కోర్సులకు ఐసెట్ రెండో దశ, ఇంజనీరింగ్ మూడో దశ కౌన్సెలింగ్ జరపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ శరత్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఇతర కోర్సులు ప్రారంభమైనప్పటికీ, పీజీ ప్రవేశాలకు కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలు కాకపోవడం సమంజసం కాదని మండిపడ్డారు. సమావేశంలో నాయకులు ఆలీ, భూపాల్, కమల్, శ్రీనాథ్, రాఘవేంద్ర, సంతోష్ పాల్గొన్నారు.

తపాలా శాఖలో ఏజెంట్ల నియామకానికి దరఖాస్తులు

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): కర్నూలు డివిజన్ పరిధిలోని తపాలా శాఖలో తపాలా జీవిత బీమా(పీఎల్‌ఐ), గ్రామీణ తపాలా జీవిత బీమా(ఆర్‌పీఎల్‌ఐ) ఏజెంట్లుగా కమీషన్ ప్రాతిపదికన పని చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పోస్టల్ సూపరింటెండెంట్ జి.జనార్ధన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు డివిజన్‌లోని పలు ప్రాంతాలలో కమీషన్ పద్ధతిలో ఏజెంట్లను నియమిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి పాసై 18ఏళ్లు దాటిన వారు అర్హులని తెలిపారు. సెల్ఫ్ హెల్ప్ యువత, నిరుద్యోగ యువతీ, యువకులు, విశ్రాంత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, గృహిణులు, ఆశా కార్యకర్తలు, విశ్రాంత ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగులు అర్హులని చెప్పారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 15 నుంచి 29 వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్ర 5 గంటల వరకు కర్నూలు పాతబస్టాండు ప్రధాన తపాలా కార్యాలయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. ఎంపికైన ఏజెంట్లు సెక్యూరిటీ డిపాజిట్ రూ.5 వేలు ఎన్ఎస్‌సీ రూపంలో (రీఫండబుల్) చెల్లించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకే ఏజెంట్లకు కమీషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు డెవలప్‌మెంట్ ఆఫీసర్ హరికృష్ణారెడ్డిని 7013029312 నెంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

సర్పంచుకు పితృవియోగం

కర్నూలు రూరల్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): కర్నూలు మండలం బి.తాండ్రపాడు గ్రామ పంచాయతీ సర్పంచు ఆకెపోగు జయన్నకు పితృవియోగం కలిగింది. జయన్న తండ్రి ఆకెపోగు పెద్ద బెన్నయ్య(75) గత కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురికావ డంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి బి.తాండ్రపాడులో పెద్ద బెన్నయ్య భౌతికాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కోడుమూరు టీడీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ కురువ మద్దిలేటి ఉన్నారు.



ఆకెపోగు పెద్ద బెన్నయ్య భౌతికాయానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే దస్తగిరి

గోదాదేవికి పూజలు



గోదాదేవికి పూజలు చేస్తున్న అర్చకులు

కర్నూలు కల్చరల్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): నగర శివారు మామిదాలపాడులోని శ్రీగోదా రంగనాథస్వామి దేవస్థానంలో భాద్రపద శుద్ధ ఏకాదశిని పురస్కరించుకొని గోదాదేవికి పూజలు నిర్వహించారు. అఖండ పారాయణం సమాపనోత్సవాన్ని ఉదయం 7.30 గంటల నుంచీ ఉదయం 9 గంటల వరకు, తిరిగి సాయంత్రం 6.30 గంటల నుంచీ రాత్రి 8 గంటల వరకు తులసి, మల్లెపూలతో అర్చనలు నిర్వహించారు. ఈ వేడుకలు గురువారం కూడా కొనసాగుతాయని గోకులం వ్యవస్థాపక అధ్యక్షుడు మారం నాగరాజు గుప్త, మేనేజింగ్ ట్రస్టీ పల్లెర్ల నాగరాజు తెలిపారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన జడ్పీ సీఈవో



అధికారులతో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో

కర్నూలు రూరల్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): కర్నూలు మండల ఎంపీడీవో కార్యాలయాన్ని బుధవారం జడ్పీ సీఈవో నాసరరెడ్డి తనిఖీ చేశారు. పంచాయతీ కమిషనర్ ఉత్తర్వుల మేరకు మండల కార్యాలయాలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం కార్యాలయం సిబ్బందికి జడ్పీ సీఈవో పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీడీవో రఘునాథ్, జడ్పీ ఏవో గోపాల్, పంచాయతీరాజ్ ఇంజనీర్ ముక్తార్ బాషా ఉన్నారు.

పంచాయతీలకు నిధుల విడుదలపై హర్షం

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులకు మంగళవారం రాత్రి రూ.1121 కోట్లు విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచుల సంఘం, పంచాయతీరాజ్ చాంబర్ విజ్ఞప్తి మేరకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసినందుకు సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

అన్నదానం

కర్నూలు స్పోర్ట్స్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 24వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి సునీల్, 23వ వార్డు ఇన్‌చార్జి ప్రవీణ్, బూత్ కమిటీ ఇన్‌చార్జి నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం వినాయక మండపాల వద్ద అన్నదానం చేశారు. ఈకార్యక్రమానికి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్ సురేంద్ర హాజరై మాట్లాడారు. సామాజిక సేవలో టీజీ భరత్ యూత్ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. టీడీపీ నాయకులు ప్రతాప్, తిమ్మప్ప, వీరేష్‌గౌడు, మద్దిలేటి, రాజు పాల్గొన్నారు.

ఆయుర్వేదంతో చెడుప్రభావం ఉండదు

మద్దికెర, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆయుర్వేద మందులు వాడితే చెడు ప్రభావాలు ఉండవని పంచాయతీ సలహాదారుడు ఆంజనేయులు, కార్యదర్శి శివకుమార్ అన్నారు. బుధవారం ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో గుంతకల్లు పద్మావతి, శ్రీనివాస్ ఆయుర్వేద వైద్యశాల వారు చిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆరోగ్యంగా ఉండాలంటే కాలినడక అవసరమని తెలిపారు. వైద్యసిబ్బంది, పీఈటీ హసీనా, తదితరులు పాల్గొన్నారు.

వంతెన వద్ద ఇసుక తవ్వితే చర్యలు

● హొళగుంద ఎస్ఐ దిలీప్ కుమార్

హొళగుంద, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మార్లమాడికి గ్రామం వేదవతి నది వంతెన వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ దిలీప్ కుమార్ హెచ్చరించారు. వంతెన పక్కనే ఇసుక తవ్వకాలతో గోతులు పడి, వంతెనకు ప్రమాదం ఉందన్నారు. ఇక్కడి నుంచి తవ్వకాలు నిలిపివేయాలని ట్రాక్టర్ యజమానులకు సూచించారు. ఇసుకను అధిక ధరలకు అమ్మేవారిపై నిఘా ఉంచామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతి ఉన్నచోటే ఇసుకను తవ్వకాలు చేపట్టాలని లేకుంటే ట్రాక్టర్ యజమానులపై కేసునమోదు చేస్తామని ఎస్ఐ అన్నారు.

మహా సభలను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న నాయకుడు రవిచంద్ర

పత్తికొండ టౌన్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఈనెల 13న కర్నూలులో నిర్వహించనున్న అంగన్‌వాడీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ కార్యదర్శి రవిచంద్ర, అంగన్‌వాడీ నాయకురాళ్లు చిట్టెమ్మ, పద్మజ పిలుపునిచ్చారు. బుధవారం ఐసీడీఎస్ కార్యాలయంలో మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలపై చర్చిస్తామన్నారు. సావిత్రిబాయి, కుమారి, వనజ, ఆశీర్వాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాచి చల్లార్చి, వడబోసిన నీటినే తాగాలి



నీటి పథకాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో

మద్దికెర, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వర్షాలు కురుస్తుండటంతో నీటిని కాచి, చల్చార్చి, వడబోసి తాగాలని డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ ఏఈ విష్ణువర్ధన్ సూచిం చారు. బుధవారం మండలంలోని హంపా గ్రామంలో తాగునీటి పథకాలను పరిశీలించి, క్లోరినేషన్‌ను తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యదర్శి వన్నూరప్ప, సచివాలయ ఇంజనీర్ చంద్ర తదితరులు ఉన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



విద్యార్థులకు బహుమతులు ఇస్తున్న ప్రిన్సిపాల్

వెల్దుర్తి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ప్రిన్సిపాల్ నాగభూషణం రెడ్డి సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం 'ఫ్రెషర్స్ డే' నిర్వహించారు. సీనియర్ విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు. బాగా చదివి కళాశాలకు, ఊరికి, తల్లిదండ్రులకు పేరు తేవాలన్నారు. అనంతరం గత ఇంటర్ ఫలితాల్లో సబ్జెక్టు టాపర్లకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అధ్యాపకులు విజయ్, సీతామహాలక్ష్మి, రమణారెడ్డి, అశోక్, దేవమ్మ, హరిత, సుప్రియ, రూత్ మార్గరేట్, రవిచంద్ర, సుభాన్, పెద్దయ్య, ఖాజా, విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారులకు మరమ్మతులు చేయాలి



రహదారిపై నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

పత్తికొండ టౌన్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో గుంతలు పడ్డ రహదారులకు మరమ్మతులు చేయాలని సీపీఐ కార్యవర్గ సభ్యుడు రాజాసాహెబ్, కారుమంచి, రామాంజి నేయులు డిమాండ్ చేశారు. బుధవారం కార్యకర్తలతో కలిసి పట్టణంలో గుంతలు పడ్డ రహదారిపై నిరసన తెలిపారు. అంబేడ్కర్ సర్కిల్, చక్రాళ్ల సుంకం గేటు, కోరమాండల్ దగ్గర, వి.కె.నగర్ కాలనీ పక్కన ప్రధాన రహదారుల్లో గుంతలు పడ్డాయని, వాహనదారులు గాయాలపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుదాస్, సురేంద్రకుమార్, కృష్ణ, అల్తాఫ్, నెట్టికంటయ్య, కాశీం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి



మాట్లాడుతున్న రంగారెడ్డి

పత్తికొండ టౌన్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రైతు సంఘం నాయకులను దుర్భాషలాడి బెదిరించిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం క్షమాపణ చెప్పాలని రైతు సంఘం సీనియర్ నాయకుడు రంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మాట్లాడుతూ గుత్తి మండలం బేతపల్లి గ్రామంలో భూసేకరణను ప్రశ్నించి, రైతులకు అండగా నిలిచిన ప్రభాకర్‌రెడ్డిని దూషించడం దుర్మార్గమన్నారు. వెంకటేశ్వర్‌రెడ్డి, రవిచంద్ర, గోపాల్ ఉన్నారు.



ఎడతెరిపి లేని వర్షాల ప్రభావంతో మండల కేంద్రంలోని రహదారులు చిత్తడిగా మారాయి. సాయినగర్, రామ్‌నగర్ కాలనీ రహదారుతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి రహదారులపై గుంతలను పూడ్చి సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. - మద్దికెర



మండలంలోని బినిగేర-ఆదోని ఆర్అండ్‌బీ రహదారిలో గుంత ఉండటంతో వర్షపు నీరు నిలిచి కుంటలా మారింది. ఆదోని వైపు వేళ్లే ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. రాత్రివేళ ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా గాయాలపాలయ్యే అవకాశం ఉంది. - ఆస్పరి



మండలంలోని మొలగవల్లి గ్రామంలో రహదారులు బురదతో నిండాయి. మట్టిరోడ్డుపై వర్షపునీరు చేరి నడిచేందుకు కూడా వీలుకావడం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. పెద్దహోతూరు, మనేకుర్తి, తుంబళబీడు, ముద్దనగేరి, కురుకుంద, మూసానహళ్లి, మొలగవల్లి గ్రామాల్లో కూడా ఇంతే. - ఆలూరు రూరల్

రైతు సమస్యలను పరిష్కరించాలి

● ఏడీఏ మోహన్ విజయకుమార్



వ్యవసాయాధికారులతో మాట్లాడుతున్న ఏడీఏ

తుగ్గలి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ కార్యాలయానికి వచ్చే రైతుల సమస్యలను పరిష్కరించాలని, పంట నమోదును వేగవంతం చేయాలని ఏడీఏ మోహన్ విజయ కుమార్, ఏవో సురేష్ యాదవ్ అన్నారు. బుధవారం వ్యవసాయ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. యూరియా రైతు సేవాకేంద్రాల్లోఉందని, రైతులు కోరితే ఇస్తామన్నారు. ఖరీఫ్ పంటలను ఈ క్రాప్ నమోదు చేయాలని, అలాగే రైతులతో ఈకేవైసీ చేయించాలన్నారు. ఏఈవోలు లక్ష్మీనారాయణ, మల్లేష్, బాలసరస్వతి ఉన్నారు.

క్షయ నివారణపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

మద్దికెర, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): క్షయ బాధితులు క్రమంగా మందులు వాడితే నయం చేయవచ్చని వైద్యాధికారులు రాగిణి, శ్రీలక్ష్మి అవగాహన కల్పించారు. బుధవార హంపా గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ నిర్వహించి, ప్రజలకు, అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మధుమేహం, రక్తపోటు గలవారు, ధూమపానం, మద్యపానం అలవాటు గల వారు 60 సంవత్సరాలు పైబడిన వారు తరుచుగా జ్వరం, బరువు తగ్గడం, దగ్గు ఉంటే పరీక్షలు చేయించుకోవాలన్నారు. గల్ల పరీక్ష చేయిస్తే వ్యాధి బయటపడుతుందని తెలిపారు. టీబీని ఓడించాలని, టీబీ నుంచి దేశం విముక్తి కావాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది నిరంజన్‌బాబు, అక్బర్ బాషా, మమత, జీవిత, కృష్ణమ్మ, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

● డీఎల్‌పీవో రామచంద్రారెడ్డి



సమస్యలను తెలుసుకుంటున్న డీఎల్‌పీవో

ఆలూరు రూరల్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలని పత్తికొండ డీఎల్‌పీవో రామచంద్రారెడ్డి సూచించారు. బుధవారం మనేకుర్తి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యాదర్శులతో మాట్లాడుతూ ఐవీఆర్ఎస్ సర్వే కింద మనేకుర్తి, కమ్మరచేడు, తుంబలబీడు, అరికేర, కురువళ్లి, కొట్టాల గ్రామాల్లో ఇంటింటికి చెత్త సేకరణ చేస్తున్నామన్నారు. గ్రామ కంఠం భూముల సర్వే పైలట్ ప్రాజెక్టు కింద 5 గ్రామాలు ఎంపికయ్యా యన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఎంపీడీవో మద్దిలేటిస్వామి, సర్పంచ్ కొల్లమ్మ, కార్యదర్శి నిఖిల్‌మోదీ, టీడీపీ నాయకులు దేవేంద్ర పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బెదిరించడం సరికాదు



మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు వీరశేఖర్

దేవనకొండ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డికి ఫోన్‌చేసి ఎమ్మెల్యే బెదిరించడం సరికాదని సీపీఎం నాయకుడు వీరశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. గుత్తి మండలం బేతపల్లి గ్రామంలో సోలార్ ప్లాంట్ భూసేకరణ నేపథ్యంలో రైతులతో మాట్లాడేందుకు వెళ్లిన ప్రభాకర్‌రెడ్డిని ఎమ్మెల్యే తన అనుచరులతో బెదిరించారన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతుల అమోదంతోనే పరిశ్రమలకు భూములు తీసుకోవాలని ఎమ్మెల్యేకి తెలియదా? అని ప్రశ్నించారు. తక్షణమే ఎమ్మెల్యే క్షమపణ చెప్పాలన్నారు. యూసుఫ్‌బాషా, కోటకొండ సూరి, నాగేష్, తదితరులు ఉన్నారు.

అవార్డు అందుకోవడం హర్షణీయం

మద్దికెర, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెరవలి గ్రామం పంచాయతీ కార్యదర్శి సుధాకర్ సేవారత్న అవార్డు అందుకోవడం హర్షణీయమని గుంతకల్లు రైల్వే ఎస్పీ రాహుల్ మీనా, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా.హరిప్రసాద్ అన్నారు. బుధవారం గుంతకల్లులో ఆయనను సన్మానించారు. పత్తికొండ తాలుకాలో ఆయన సేవలకు గాను రాయలసీమ సేవారత్న అవార్డును అందజేశారని, అలాగే ఆగస్టు 15న కూడా ప్రశంసా పత్రం ఇచ్చారన్నారు.

ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు



తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

హాలహర్వి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గూళ్యం గ్రామంలో ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. 33.50 మెట్రిక్ టన్నుల ఎరువులను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు ఏడీఏ చెంగలరాయుడు తెలిపారు. విజిలెన్స్ అధికారులు ఎరువుల దుకాణాల యజమానులపై ఆరు నిర్బంధ కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న ఎరువుల విలువ రూ.6,39,950గా ఉందని, 143 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేసినట్లు ఆయన వెల్లడించారు.

విద్యార్థిని మందలించిన హెచ్‌ఎం

● తల్లిదండ్రుల వాగ్వాదం

ఆదోని అగ్రికల్చర్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థి చూయింగ్ గమ్ నములుతూ.. అల్లరి చేస్తుండడంతో హెచ్‌ఎం మందలించాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులతో గొడవకు దిగడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. వీరికి విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపాయి. ఇలా అయితే తాము విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టలేమని తమ తప్పు ఉంటే సరి చేసుకుంటామని హెచ్‌ఎం చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

బయో వ్యర్థాలపై నిబంధనలు పాటించాలి

● మున్సిపల్ కమిషనర్ కృష్ణ



ఆదోని టౌన్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్ఎంపీలు, క్లినికల్ ల్యాబ్ నిర్వాహకులు బయో వ్యర్థాల నిర్వహణలో నిబంధనలను పాటించాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చెత్తలో వాడిన ఇంజక్షన్‌లు, యూరిన్ బ్యాగ్స్ కాటన్ ప్యాడ్స్ ఇలా బయో వ్యర్థాలు వేస్తున్నారని, వీటితో పారిశుధ్య కార్మికులకు ప్రమాదమన్నారు. హెల్త్ ఆఫీసర్ సూచన మేరకు ఆర్ఎంపీలు, ల్యాబ్ నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేస్తున్నామని అన్నారు. బయో వ్యర్థాలను అనుమతి పొందిన ఏజెన్సీలకు అందజేయాలని సూచించారు. చెత్తలో వేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

ఎమ్మెల్యే నోరు అదుపులో పెట్టుకోవాలి

● సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు అంజిబాబు

ఆలూరు రూరల్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నోరు అదుపులో పెట్టుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.డి.అంజిబాబు సూచించారు. బుధవారం ఆలూరులోని జ్యోతిబసు భవన్‌లో మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు అండగా నిలిచిన రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డిని దూషించడం ఎమ్మెల్యేకు తగదన్నారు. తీరు మార్చుకోవాలని, లేని పక్షంలో రైతులు, ప్రజలతో కలిసి ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. పి.హనుమంతు, షైనా, ఈరన్న, గోపాల్ పాల్గొన్నారు.

అదుపు తప్పితే నదిలోకే..!

● అలారుదిన్నెగ్రామం వద్ద కూలిన హంద్రీ నది వంతెన రెయిలింగ్



కూలిన రెయిలింగ్, రహదారిపై గుంత

దేవనకొండ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అలారుదిన్నె గ్రామం వద్దగల కర్నూలు-బళ్లారి ప్రధాన రహదారిలో హంద్రీ వంతెన రెయిలింగ్ కూలింది. అలాగే రోడ్డుపై గుంత ఉండటంతో వాహదారులు ఏమాత్రం అదుపు తప్పినా హంద్రీ నదిలో పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. వంతెనను బ్రిటీష్ కాలంలో నిర్మాంచారు. 80 ఏళ్లుగా నిర్వహణ లేకపోవడంతో శిథిలావస్థకు చేరింది. భారీ వాహనాలు వెళ్లే సమయంలో వంతెన నుంచి శబ్దాలు వస్తున్నాయి. అధికారులు స్పందించి నూతన వంతెనను నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

జాతీయ పోషకాహార వారోత్సవాలు



పోషకాహారం గురించి వివరిస్తున్న సభ్యులు

ఆదోని టౌన్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆవోపా సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని శివశంకర్ నగర్ మునిసిపల్ పాఠశాలలో జాతీయ పోషకాహర వారోత్సవాలను నిర్వహించారు. బుధవారం విద్యార్థులకు పోషకాహార ప్రయోజనాలను వివరించి, వారికి కొన్ని పోషక పదార్థాలను అందజేసి వారితో తినిపించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్ గుప్తా, రఘు, కోశాధికారి వెంకటేశ్వరులు, మహిళ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు మమతశ్రీ, శ్రీదేవి సంతోషి, హెచ్‌ఎం వెంకటరాముడు ఉపాధ్యాయులు చక్రవర్తి, తారా దేవి పాల్గొన్నారు.

6న చలో విజయవాడ: ఎస్ఎఫ్ఐ



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

ఆదోని అగ్రికల్చర్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల 6న చలో విజయవాడ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు. బుధవారం పట్టణంలోని భగత్ సింగ్ కార్యాలయంలో పోస్టర్లను విడుదల చేశారు. యువగళం పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదోనిలో మెడికల్ కళాశాల పనులను ప్రారంభించాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు రూ.3వేలు మెస్ బిల్లలు చెల్లించాలని కోరారు.

సెల్ టవర్ తొలగించకుంటే కళాశాల బంద్



మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఆదోని అగ్రికల్చర్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సెల్‌టవర్‌ను తొలగించకపోతే ఈనెల 10న కళాశాలను బంద్ చేస్తామని పీడీఎస్‌వో రాష్ట నాయకుడు తిరుమలేష్, డీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉదయ్, ఆర్‌పీఎస్ఎఫ్ నాయకుడు బాలు హెచ్చరించారు. బుధవారం మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులకు భవిష్యత్తు అందించిన కళాశాలలో కాంప్లెక్స్ , సెల్ టవర్ నిర్మించడం దుర్మార్గమన్నారు. షకీల్ వినీల్ రాజ్ కుమార్ నవీన్ వినోద్ మురళి పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి కృషి



ప్రజలతో మాట్లాడుతున్న నాయకులు, అధికారులు

వెల్దుర్తి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని కన్వీనర్ బలరాంగౌడు, సింగిల్ విండో ఛైర్మన్ రమాకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం 14, 15 వార్డుల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. వీధి దీపాలు వెలగడం లేదని సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు కోరారు. ఎమ్మెల్యే శ్యాంబాబు సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డిప్యూటీ ఎంపీడీవో రవికిశోర్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనాథ్ పాల్గొన్నారు.



ఉపాధి సిబ్బందితో మాట్లాడుతున్న ఏపీవో

పనులు గుర్తించాలి

తుగ్గలి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పనులను ముందుగానే గుర్తించాలని ఏపీవో హేమసుందర్ సిబ్బందికి సూచిం చారు. బుధవారం కార్యాలయంలో మాట్లాడు తూ గ్రామాల్లో ఈ ఏడాది చేపట్టబోయే పనులను నమోదు చేసి పంపితే, మంజూరైన వెంటనే పనులు చేయవచ్చన్నారు. మొక్కలు తీసుకున్న రైతులు వాటిని నాటి పెంచుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో టీఏలు రాజశేఖర్, రామకృష్ణ, చంద్ర, జయరాం, శాంతిరాజ్ తదితరులు ఉన్నారు.

ఉల్లి రైతుకు నష్టం

- వరుస వర్షాలకు దెబ్బతిన్న పంటలు
- అన్నదాతల ఆవేదన
- ప్రభుత్వం ఆదుకోవాలని వినతి


పొలంలోనే వదిలేసిన ఉల్లి


పొలంలోనే మొలకెత్తిన ఉల్లి


దిబ్బలో పడేసిన ఉల్లి పంట

మంత్రాలయం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం నియోకవర్గంలోని కోసిగి, పెద్దకడుబూరు, కౌతాళం, మంత్రాలయం మండలాల్లో ఉల్లి రైతులకు వర్షం శాపంగా మారింది. చేతికందుతున్న తరుణంలో వరుసగా కురిసిన వర్షానికి ఉల్లి పంట రైతుల కంట కన్నీరు వర్షం రూపంలో కార్చేలా చేసింది. పంట దిగుబడి బాగున్నా కోత దశకు వచ్చే సమయంలో వరుసగా పది రోజులు వర్షం పడటంతో ఉల్లిని పెరికేసి పొలాల్లోనే వదిలేశారు. కొంత మంది రైతులు పొలాన్ని టిల్లర్ కొట్టేసి ఇతర పంటలను సాగు చేసుకుంటున్నారు. పూజారి చిన్న బీరప్ప అనే రైతు 'ఎవరైనా కోసుకెళ్లండి... భూమిని శుభ్రం చేసి ఇవ్వండ'ని ఆఫర్ ఇచ్చాడు. దీంతో అవసరమైన రైతు కూలీలు వెళ్లి తీసుకెళ్తున్నారు.. ఉల్లిని నమ్ముకుని రూ.లక్షల్లో పెట్టుబడి పెట్టిన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి మండలంలో 1125 ఎకరాలు, పెద్దకడుబూరు 623 ఎకరాలు, మంత్రాలయంలో 110 ఎకరాలు, కౌతాళం మండలంలో 250 ఎకరాలు సాగు చేశారు. అది చేతికందే తరుణంలో వర్షం పడటంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. నిల్వ చేసిన ఉల్లి పంట కుళ్లిపోవడంతో గ్రేడింగ్ చేసేందుకు కూలీలకు రోజుకు ఒకరికి రూ.500లు ఇచ్చుకోలేక దిబ్బలో పడేశారు. కొంత మంది కర్నూలు, గుంటూరులకు అమ్మడానికి వెళితే.. క్వింటానికి రూ.300లు ధర చెప్పారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.1,200లు ఇస్తుందని తెలపడంతో కొంత మంది రైతులు కర్నూలు వెళితే.. నాణ్యత గల ఉల్లిని మాత్రమే కొనుగోలు చేయడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. కేజీకి రూ.3ల ధర పలకడంతో రైతులకు లారీ బాడుగ కూడా రాకపోవడంతో అప్పుల బాధతో మూటకట్టుకుని మంత్రాలయానికి వచ్చారు. ఒక్కో ఎకరాకు దాదాపు రూ.లక్ష పెట్టుబడి పెడితే.. ఎకరాకు 60 నుంచి 80 క్వింటాళ్ల దిగుబడి వచ్చినా గడ్డ సైజు చిన్నగా ఉండటం వర్షానికి తడివడం, గడ్డ కుళ్లిపోవడంతో మద్దతు ధర రాకపోవడం జరిగిందని రైతులు వాపోతున్నారు. మంత్రాలయం మండలంలోని గాదె లింగప్ప అనే రైతు గుంటూరు తీసుకెళ్లాడు. అక్కడ క్వింటం రూ.250లకు పోవడంతో లారీ బాడుగ ఇవ్వడానికి రాకపోవడం సొంత డబ్బు కర్చు పెట్టుకుని తిరిగి వచ్చేశాడు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన రూ.1,200ల మద్దతు ధర రావాలంటే ఈక్రాప్ బుకింగ్, నాణ్యమైన ఉల్లి, బ్యాంకు అకౌంటులో ఎప్పుడు పడుతుందో తెలియని పరిస్థితి వల్ల రైతులు సుముఖత చూపడం లేదు. దీంతో ఉల్లి పంటను దున్నేసి ప్రత్యామ్నాయ పంటలు వేసేందుకు దుక్కి దున్నేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్షం వల్ల దెబ్బతిన్న రైతులను నష్టపరిహారం అంచనా వేసి ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

ఎకరాకు రూ.లక్ష ఖర్చు చేశా



ఎకరా ఉల్లి పంట కోసం రూ.1లక్ష అప్పులు చేసి మట్టిలో పోశాను. వర్షం వల్ల చేతికందిన పంట పూర్తిగా దెబ్బతింది. పంట ఏరివేసి పంటను దిబ్బలోకి వేశా. ప్రభుత్వమే మమల్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తిరిగి భూమి దున్నకోవడానికి కూడా అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

- లింగప్ప, రైతు సుంకేశ్వరి గ్రామం.

పంటను వదిలేశాను



ఎకరా పొలంలో ఉల్లిని సాగు చేశాను. దిగుబడి వచ్చినా వర్షం రాకతో పూర్తిగా నష్టపోయా. ఉన్న పంటను తీసివేసి వేరే పంటను సాగు చేసుకుందామంటే కూలీలకు ఖర్చు వస్తుంది. రైతు కూలీలు ఎవరికి ఇష్టమైనంత వారు కోసుకెళ్లి శుభ్రం చేయాలని కోరడంతో అవసరం ఉన్న వారు కోసుకెళ్లారు.

- చిన్న భీరప

నాణ్యమైన ఉల్లికే మద్దతు ధర



నాణ్యమైన ఉల్లి పంటకు రూ.1,200 మద్దతు ధర ప్రకటించిందని, ఈక్రాప్ చేసుకున్న పంటకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. వర్షానికి తడిచిన చిన్న గడ్డలు తర్వాత మొలకెత్తుతున్న గడ్డలు, గ్రేడింగ్ చేయని ఉల్లిగడ్డను కొనుగోలు చేయడం కష్టమని తెలిపారు. వర్షాల వల్ల తీవ్ర నష్టం జరిగిందని, నివేదికలు జిల్లా అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు.

- అపర్ణ, హార్టికల్చర్ అధికారి, మంత్రాలయం.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు


హద్దులను పరిశీలిసున్న అధికారులు

నందవరం, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): అరులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తుందని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం నందవరంలోని కింద గేరిలో పట్టాలు పంపిణీ చేయనున్న స్థలాన్ని పరిశీలించారు. తహసీల్దారు మాట్లాడుతూ ఈ సందర్భంగా దాదాపు 2ఎకరాల స్థలాన్ని పట్టాల కోసం గతంలో ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. మొత్తం సర్వే చేయించి ఎంత స్థలం ఉందో సర్వేయర్‌తో కొలిపిస్తామన్నారు. తరువాత ఇందుకు పట్టాల జాబితా తయారు చేసి అర్హులందరికీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రవీంద్రరెడ్డి, వీఆర్వో రామేశ్వరి, టీడీపీ నాయకులు బీమ శేఖర్, వీరేష్ పాల్గొన్నారు.

సీఐపై చర్యలు తీసుకోవాలి: వీహెచ్‌పీ



డీఎస్పీకి వినతి పత్రం ఇస్తున్న వీహెచ్‌పీ నాయకులు

ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పట్టణ సీఐపై చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రచార ప్రసార ప్రముఖ్ ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ హిందూ సంఘాల తరపున దాదాపు 200 మంది పాల్గొని స్థానిక సోమప్ప సర్కిల్ నుంచి శివ సర్కిల్ మీదుగా ర్యాలీగా వెళుతూ జై శ్రీరామ్, సీఐని సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేస్తూ డీఎస్పీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఆగస్టు 31వ తేదిన జరిగిన నిమజ్జన కార్యక్రమంలో పట్టణ సీఐ శ్రీనివాసులు వినాయకుడి ఊరేగింపులో ఉన్న యువకుడిని కొట్టి, ఆటో డ్రైవర్‌పై బూటు కాలితో దాడి చేయడం అత్యంత హేయమైన చర్య, సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. దాడి చేసిన సీఐపై సుమోటో కేసు నమోదు చేసి చర్యలు తీసుకొవాలని డీఎస్పీని కోరారు. అనంతరం డీఎస్పీ భార్గవికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సహకార కార్యదర్శి రంగ, అడ్వకేట్ శ్రీనివాసులు, కాసుల రాము, నరహరి, రవికుమార్ పాల్గొన్నారు.

పంట నమోదు చేసుకోవాలి


మాట్లాడుతున్న జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయాధికారి సునీత

గోనెగండ్ల, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): జిల్లా లోని ప్రతి రైతు తాము సాగు చేసిన పంటలను తప్పని సరిగా రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి సునీత, ఏడీవో మహమ్మద్ ఖాద్రీ సూచించారు. బుధవారం మండల పరిధిలోని హెచ్.కైరవాడి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో రైతులతో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట నమోదు చేసుకుంటేనే ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ, పంట నష్టం, పంట బీమా, సున్నవడ్డీ రుణాలకు అర్హత వస్తుందని తెలిపారు. అలాగే ప్రభుత్వం మద్ధతుధర కూడా కొంటుదన్నారు. వరి సాగులో పైపాటుగా యూరియా బదులు నానోయూరియాను వాడాలని రైతులకు సూచించారు. ఏవో హేమలత, సహకార సంఘం అధ్యక్షుడు తిమ్మారెడ్డి, నాయకులు గురనాథ్ రెడ్డి, పంట విస్తరణ అధికారి పులిరాజు, నిఖిల, గోపాల్ పాల్గొన్నారు.

కొనసాగిన టెండర్లు


ఫారాలను పరిశీలిస్తున్న ఆలయ అధికారులు

కౌతాళం, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రము ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో బుధవారం దేవాలయపు కార్యాలయంలో వివిధ పనులకు ఆల్‌లైన్, సీల్డ్ టెండర్లు ఆలయ ఈవో వాణి ఆధ్వర్యంలో కొనసాగాయి. ముఖ్యంగా ఈ టెండర్లు దేవాలయానికి ఆగరబత్తుల సరఫరా కిరాణా సరుకులకు టెండర్లు నిర్వహించారు. ఆదోని గ్రేడ్-1 ఈఓ రాంప్రసాద్, ఆలయ అధికారులు వెంకటేశ్వర్లు, మల్లికార్జున, కిరణ్‌కుమార్, కుమార్ ఉన్నారు.

ఫర్టిలైజర్ దుకాణం యజమానిపై కేసు నమోదు


ఫిర్యాదు చేస్తున్న ఏవో గణేశ్


మంత్రాలయం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం మండలంలోని తుంగభద్రలో ఉన్న ఓ ఫర్టిలైజర్స్ దుకాణం యజమానిపై కేసు నమోదు చేసినట్లు మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం కర్నూల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు వెంకటప్రసాద్, వెంకటరమణ దాడులుచేసి అక్రమంగా నిల్వ ఉంచిన రూ. 6,39,950 విలువచేసే 700 ఎరువుల బస్తాలను సీజ్‌చేసిన విషయం తెలిసిందే. బుధవారం ఏవో జీరా గణేష్, ఏఈఓ తిరుమల రెడ్డి సదరు ఫర్టిలైజర్స్ యజమానిపై మాధవరం ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. అధికారులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దశమి ఉత్సవాలలో తాగునీటి సరఫరాకు ఏర్పాట్లు పూర్తి


మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపీడీవో అనంతశయన

గోనెగండ్ల, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): గోనెగండ్లలో ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకు జరగబోయే దశమి ఉత్సవాలలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో అనంతశయన, కార్యదర్శి సతీష్, మేజర్ సర్పంచ్ హైమావతి తెలిపారు. ఈనెల 11 వ తేది నుంచి 14 వ తేదీ వరకు ప్రతి రోజూ నీటి విడుదలను చేసేందుకు ప్రత్యేక మోటర్లను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. దీంతో తాగునీటి సమస్య తీరుతుందన్నారు. ఇతరత్ర పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను కోరినట్లు తెలిపారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ మలాంగ్, సుభాన్, అనిల్ పాల్గొన్నారు.

బండేగురు మఠం పీఠాధిపతి శివైక్యం


జయశంకరస్వామి (ఫైల్)

నందవరం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పూలచింత గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకుడు బండేగురు స్వామి తండ్రి ఆధ్యాత్మిక గురువు బండేగురు మఠం పీఠాధిపతి జయశంకర స్వామి బుధవారం శివైక్యం చెందారు. టీడీపీ నాయకులు బండేగురుస్వామి, సర్పంచ్ బండేగురు అక్కామాంబదేవి తెలిపిన వివరాలివీ.. పీఠాధిపతి జయశంకరస్వామి ఐదు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కర్ణాటక లోని రాయచూరు జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శివైక్యం చెందినట్లు తెలిపారు. గురువారం పూలచింతలో అంత్య క్రియలు ఉంటాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతికి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాయి మాధవరావు, మండల కన్వీనర్ కాశీంవలి, ధర్మాపురం గోపాల్, డీవీ రాముడు, నది కైరవాడి వీరేష్ వైసీపీ కన్వీనర్ శివారెడ్డిగౌడు, గోనెగండ్ల కన్వీనర్ వేముగోడు కృష్ణారెడ్డి సంతాపం తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఆదోని ప్రభుత్వ వైద్యశాలలో ఎండీ ఫిజీషియన్‌గా పనిచేస్తున్న ఏఎం ఆదినాగేశ్ బదిలీపై ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చారు. బుధవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. గత రెండేళ్లుగా వైద్యశాలలో ఎండీ ఫిజీషియన్ పోస్టు ఖాళీగా ఉండటంతో సంబంధిత రోగులు ప్రవైటు వైద్యశాలలకు వెళ్లి వస్తున్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం ఎమ్మిగనూరు వైద్యశాలకు ఎండీ ఫిజీషియన్‌ను నియమించటంతో రోగుల ఇబ్బందులు తొలగినట్లే. వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తానని డాక్టర్ ఏఎం ఆదినాగేష్ తెలిపారు.

బూటకపు మాటలను ప్రజలు నమ్మరు: వైసీపీ

నందవరం, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబువి బూటక మాటలని, ఆయన మాటలను ప్రజలు నమ్మరని వైసీపీ రాష్ట్ర మేదవుల ఫోరం సంయుక్త కార్యదర్శి లక్ష్మీకాంతరెడ్డి, రాష్ట్ర బీసీసెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షిరెడ్డి, కేఆర్ రామకోటిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దకొత్తిలి గ్రామ పంచాయతీలో పార్టీ మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమలగూడూరు వెంకటేశ్వరరెడ్డి, జడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి, శంకర్‌రెడ్డి, రాఘవరెడ్డి, రాజారెడ్డి, దత్తప్ప, మీసాల సంపత్‌గౌడు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్లకు రేషన్ కార్డులు ఇవ్వాలి

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉన్న ట్రాన్స్ జెండర్లందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని ఎమ్మిగనూరుకు చెందిన ట్రాన్స్ జెండర్లు రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కోరారు. ఈ మేరకు బుదవారం ట్రాన్స్ జెండర్లు సింధు, గౌరికళ, సౌమ్య కుమారి, లక్ష్మీ, చిట్టి, సుమన, రాధ, రమణ, శ్రీవల్లి మంత్రికి వినతిపత్రం పంపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేకమంది ట్రాన్స్ జెండర్లకు రేషన్ కార్డులు లేవని, దీంతో ప్రభుత్వపథకాలు అందటం లేదన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల్లో తమ పేర్లు తొలగించి సపరేటుగా తమ పేర్లపై రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర మంత్రి స్పందించి వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు ట్రాన్స్‌జెండర్లు పాల్గొన్నారు.

భక్తులకు నిజ బృందావన దర్శనం


నిజ బృందావనం

మంత్రాలయం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాఘవేంద్రస్వామి మఠంలో జరిగే నిత్యపూజలకు విరామం కల్పించారు. బుధవారం ఏకాదశి సందర్భంగా బృందావనానికి నిత్యం జరిగే అభిషేకాలు,అలంకరణ, నిత్య అన్నదానం, రథోత్సవాలు ఊరేగింపు, టెంకాయకొట్టడం, పరిమళ ప్రసాదం బంద్ చేశారు. దీంతో మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు కేవలం బృందావనానికి నిర్మల విసర్జనం నిర్వహించి, మహ మంగళహరతులు ఇచ్చారు. పూర్ణబోధ పూజ మందిరంలో సంస్థాన పూజచేసి భక్తులకు తప్త ముద్రదారణ చేశారు. అలంకరణ లేని రాఘవేంద్రస్వామి నిజ బృందావనాన్ని భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

● రాఘవేంద్రస్వామి సన్నిదానంలోని పూర్వపు పీఠాధిపతుల బృందావన మంటపంలో సుదర్శణ హోమాలను మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు నిర్వహించారు. బుధవారం చాతుర్మాస సందర్భంలో బాద్రపద ఏకాదశిని పురస్కరించుకుని నరసింహమంత్రం, నారాయణ వ్రతం, రుగ్వేద, యజుర్వేద పారాయణాలు నిర్వహించారు. హోమగుండంలోకి ధూపదీప, నైవేద్యాలు, సుగంధద్రవ్యాలు వేస్తూ వేదపండితుల మంత్రఘోషాల మధ్య హోమాల కొనసాగించారు. కార్యక్రమంలో రాజాఎస్ అప్రేమేయ ఆచార్, మఠంమేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, శ్రీపతి ఆచర్, సురేష్ కోణాపూర్, అనంతపురాణిక్, జేపీస్వామి పాల్గొన్నారు.

లారీలు సీజ్

మంత్రాలయం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాధవరం పోలీస్ స్టేషన్ సమీపంలో కర్ణాటకకు వెళ్తున్న లారీలపై మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు కర్నూలు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు వెంకటప్రసాద్, వెంకటరమణలు దాడులు చేసి లారీలను సీజ్ చేశారు. లారీల్లో గుజిరి వస్తువులు, ఐరన్ ఫ్యాక్టరీ నుంచి ముడిసరుకును తరలిస్తున్న లారీలను సీజ్ చేసి మాధవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ విజయకుమార్‌కు లారీలను అప్పగించి సీజ్ చేశారు. అనుమతులు లేకుండా అధిక బరువులతో వెళ్లే లారీలను సీజ్ చేస్తామని తెలిపారు. ఈ దాడుల్లో మంత్రాలయం సీఐ రామాంజులు, ఎస్ఐ విజయకుమార్ పాల్గొన్నారు.

సంస్మరణ సభను విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతూన్న సీపీఐ నాయకులు

పెద్దకడబూరు, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కర్నూల్‌లోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను విజయంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, సీపీఐ మండల కార్యదర్శి వీరేష్‌లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని సీపీఐ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు తిక్కన్న, జాఫర్ పటేల్, గోపాల్, రామాంజినేయులు, గిడ్డయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారించాలి


ఎంపీపీ పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంఈవో -1 ఉస్మాన్ బాషా

పెద్దకడబూరు, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విల్సన్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో మండల విద్యాధికారి-1 ఉస్మాన్ బాషా పాఠశాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు తాగునీరు, నాణ్యతతో మోను ప్రకారం భోజనం అందించాలన్నారు. వర్షం నీటికి కారుతున్న వంటరూమ్‌కు మరమ్మతులు చేపట్టాలని తదితర సమస్యలతో కూడిన వినతిపత్రంను ఎస్ఎఫ్ఐ నాయకులు ఎంఈవోకు అందజేశారు. పాఠశాల నిధులతో వెంటనే వంటరూమ్‌కు మరమ్మతులు చేపట్టాలని ప్రధానోపాధ్యాయులు విక్టోరియమ్మను ఆదేశించారు.

టీడీపీ పట్టణ, మండల కమిటీల ప్రకటన

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): టీడీపీ సంస్థాగత ఎమ్మిగనూరు పట్టణ, మండల కమిటిలను బుదవారం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ప్రకటించారు. ఇటీవల పట్టణ, మండలాలకు చెందిన అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులను మాత్రమే నియమించారు.


కేటీ వెంకటేష్

అయితే ఈ రోజు పూర్తి స్థాయి కమిటీలను నియమించారు. ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షుడిగా ఎంబీ మహేష్, ఉపాధ్యాక్షుడుగా ముల్లా కలీముల్లా, ప్రధాన కార్యదర్శిగా దామ నరసింహులు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కమ్మ మహేంద్ర బాబు, కటారి రాజేంద్ర, ఉప్పర వీరేంద్ర, కార్యదర్శులుగా బి జనార్దన్ నాయుడు, ఎం అబ్దుల్లా, కదిరికోట అనిల్ కుమార్, కోశాధికారిగా విజయలక్ష్మిలను నియమించారు. అలాగే ఎమ్మిగనూరు మండల టీడీపీ అధ్యక్షుడుగా కే టీ వెంకటేశ్, ఉపాధ్యాక్షుడుగా బీజీ కేశన్న(కందనాతి), ప్రధానకార్యదర్శిగా రాజేష్(పార్లపల్లి), మండల ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా చెన్నారెడ్డి(రాళ్లదొడ్డి), అయ్యాలప్ప(బనవాసి), ఈడిగ విజయ్ గౌడ్(కలుగొట్ల), మండల కార్యదర్శులుగా డీలర్ ఈరన్న(ఎస్‌నాగలాపురం), సయ్యద్ తాజుద్దీన్(పార్లపల్లి), తెలుగా సోమశేఖర్(నక్కలమిట్ట),కోశాధికారిగా బోయ పార్వతి(గుడికల్)లను నియమించారు. ఈ సందర్భంగా పట్టణ, మండల అధ్యక్షులు మహేష్, కేటీ వెంకటేశ్‌లు మాట్లాడుతూ పట్టణం, గ్రామాల్లో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.


మహేష్

నాణ్యమైన భోజనం అందించాలి : కమిషనర్


అన్నక్యాంటీన్‌లో భోజనం నాణ్యత గురించి తెలుసుకుంటున్న కమిషనర్

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): అన్న క్యాంటీన్లలో ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని మున్సిపల్ కమీషన్ గంగిరెడ్డి నిర్వాహకులకు సూచించారు. బుధవారం ఆయన సోమప్ప సర్కిల్‌లో ఉన్న అన్న క్యాంటిన్ ను పరిశీలించారు. భోజనం నాణ్యతపై భోజనానికి వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

కార్మికులు అలసత్వం ప్రదర్శించుకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి అన్నారు. పట్టణంలోని కలుగొట్ల రోడ్డు, షరాఫ్ బజార్‌తో పాటు ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను బుధవారం ఆయన పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ వీధులతో పాటు ప్రధాన రహదారులు పరిశుభ్రంగా ఉండేందుకు పారిశుధ్య సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుం వర్షాలు కురుస్తున్నాయని రోడ్లపై నీరు నిల్వకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మురుగు కాలువలు శుభ్రంగా ఉంచేలా పనులు చేయించాలని సూచించారు. పారిశుధ్య సిబ్బంది, కార్మికులు విధుల పట్ల అలసత్వం వహిస్తే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు.